

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 24 మార్చి 2023

ఇంటర్ పరీక్షల్లో విద్యార్థి డిబార్

- 562 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న విద్యార్థిని అధికారులు డిబార్ చేశారు. గురువారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని నీలగిరి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష సెంటర్‌లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన విద్యార్థిని స్పెషల్ స్క్వాడ్ అధికారులు డిబార్ చేశారు. దీంతో విద్యార్థి ఇంత వరకు రాసిన పరీక్షలు రద్దు కావడమే కాకుండా జరగబోయే పరీక్షలు కూడా రాసే వీలు ఉండదు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షకు 13,781 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 13,219 మంది హాజరయ్యారు. 562 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

నేడు జిల్లా ట్రెజరీల వద్ద నిరసన

నవతెలంగాణ-నల్లగొండ

ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లుల మంజూరు కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ట్రెజరీల వద్ద జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, రత్నయ్య, ఖుకుర్షిద్ మియా, వెంకులు, శేఖర్‌రెడ్డి, ఏడుకొండలు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కెటాయించిన బడ్జెట్ ఉన్నప్పటికీ గత మూడు నెలలుగా ఎయిడెడ్ టీచర్లకు వేతనాలు అందలేదని తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

రేపటి నుంచి సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర

- సూర్యాపేట, నల్లగొండ , యాదాద్రిభువనగిరి జిల్లాల్లోని ప్రధాన కూడల్లో భారీ బహిరంగ సభలు
- ఏర్పాట్లను పూర్తి చేసిన జిల్లా కమిటీలు

నవతెలంగాణ-నల్లగొండ

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో 25 నుంచి జన చైతన్య యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్రను వరంగల్ లోని ఆజంజాహి మిల్లు గ్రౌండ్‌లో ఈ నెల 17న సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి యాత్రను ప్రారంభించారు. యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ నాయకత్వం వహిస్తున్నారు. 24న ఖమ్మం జిల్లా పర్యటన ముగించుకొని 25న జన చైతన్య యాత్ర నల్లగొండ ఉమ్మడి జిల్లాలో అడుగుపెట్టనుంది. దీంతో సూర్యాపేట నల్లగొండ జిల్లా నాయకత్వం పూర్తి ఏర్పాట్లూ చేసింది. మరో యాత్ర 28న భువనగిరి జిల్లా కేంద్రానికి వస్తుంది. అక్కడ పెద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారు. సభకు జిల్లా నాయకత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. 29న ముగింపు సభ హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది.



యాత్ర పర్యటన వివరాలు

సూర్యాపేట జిల్లా లోకి ప్రవేశించిన జన చైతన్య యాత్ర ఈనెల 25న నేలకొండపల్లి కోదాడ హుజూర్నగర్ , 26న నేరేడుచర్ల ,మిర్యాలగూడ, 27న నల్లగొండ, నకిరేకల్ ,చిట్యాల , కేంద్రాలలో భారీ సభలను నిర్వహించనున్నారు. ఈ యాత్ర 28న రంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశిస్తుంది. అదిలాబాద్‌లో చేపట్టిన యాత్ర 28న యాదాద్రిభువనగిరి జిల్లాకు రానుంది. అక్కడ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

29న యాత్ర ముగింపు సభ

హక్కుల పరిరక్షణకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ చేపట్టే ప్రచార కార్యక్రమం రాష్ట్రంలోని మూడుచోట్ల ప్రారంభమయ్యాయి. 17న వరంగల్‌లో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఈనెల 23న ఆదిలాబాద్‌లో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు. 24న నిజామాబాద్‌లో మాజీ ఎంపీ విజయరాఘవన్ కార్యక్రమాలను ప్రారంభించారు. 29న హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద జనచైతన్య యాత్ర ముగింపు సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాశ్‌కారత్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ప్రజలను చైతన్యం చేయడం కోసమే జన చైతన్య యాత్రలు: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, యువజన, విద్యార్థి, కార్మిక, మహిళా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడం కోసమే జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్నాం. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రజల మీది నిత్యావసర సరుకుల ధరలు, ముడి చమురుల ధరలు ఇలా అనేక రకాల పద్ధతిలో భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తూ నిరంకుశ పాలన చేస్తున్నారు. చేస్తున్నారన్నారు. ప్రజల మధ్య కులాల పేరుతో మతాల పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ సెక్యులర్ భారతదేశం మీద మతోన్మాద భావాజాలాన్ని వ్యాప్తి చేయాలనే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుంది. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కలిగిన తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ మతోన్మాద ఆగడాలు సాగనివ్వం. తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద ఒకవైపు ధరల భారం మరొకవైపు మతోన్మాద భావజాలం ప్రభావం చూపుతుంటే బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, యువజన, విద్యార్థి ,మహిళ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడతాం.

బీజేపీ ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



మతోన్మాద బీజేపీ ఆగడాలు రోజురోజు కు పెరిగిపోతున్నాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదం, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్నది. రాజ్యాంగ రక్షణ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకెళ్తున్నది. బీజేపీ విధానాలతో దేశానికి, రాజ్యాంగానికి, లౌకిక ప్రజాస్వామ్యానికి ప్రమాదం.

జన చైతన్య యాత్ర ద్వారా జిల్లాలో ఉన్న ప్రజలను సమీకరించి బిజెపి మతోన్మాద విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతాం. యాత్ర జయప్రదం చేయడం కోసం ప్రజలను జన సమీకరణ చేస్తాం.

కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు: సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



మోడీ అమిత్ షా ల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతున్నారు. ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మందిని నిరుపేదలుగా చేశారు.దేశం అంటే అంబానీ ఆదాని సొత్తుగా మార్చేశారు. నూనెలు వంటగ్యాస్ పెట్రోలు డీజిల్ తో సహా అన్ని సరుకులు ధరలు రెండు మూడు రేట్లు పెంచారు. 2014లో 410 ఉన్న గ్యాస్ బండ నేడు 1150 రూపాయలకు పెరిగింది. ఈ ధరలు పెరుగుదల వల్ల కార్పొరేట్ శక్తులు వేలకోట్ల రూపాయలు లాభాలను పోగేసుకుంటున్నారు. లక్షల కోట్లు ఖర్చుపెట్టి బలోపేతం చేసిన ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు అమ్మేస్తున్నారు. జన చైతన్య యాత్ర ద్వారా చేపట్టే బహిరంగ సభలను జయప్రదం చేయాలి.

కోట్లు దోచిపెడుతున్న మోడీ, అమిత్‌షా యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



మోడీ ,అమిత్‌షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా చేశారు. దేశమంటే అంబానీ అధానీల సొత్తుగా మార్చేసి ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కూడా నిర్వీర్యం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావలసిన అవసరముంది. బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర ఈనెల 28న భువనగిరి పట్టణానికి వస్తున్నది. సందర్భంగా నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు దుంపల మల్లారెడ్డి పేరు మీద నిర్మించిన స్మారక భవనాన్ని ప్రారంభిస్తూ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నాం. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఆ పార్టీ కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి హాజరుకానున్నారు.

సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర కీలకం

- దేశానికి నూతన పరిపాలనను అందించిన నాయకుడు కేసీఆర్
- తెలంగాణలో ఎవరి కాళ్ల మీద వారు నిలబడే శక్తిని ఇచ్చిండు కేసీఆర్
- నాడు తెలంగాణలో వలసలు పోతే... నేడు తెలంగాణకు వలసలు వస్తున్నారు
- విశ్వకర్మ భవన్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో ఉందని అన్ని లోహాలను మానవ సమాజానికి అవసరమైన పద్ధతుల్లో మార్చే ఘనత విశ్వకర్మలకే ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. విశ్వకర్మ సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక చంద్రన్నకుంటలో నిర్మించనున్న విశ్వకర్మ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. సమాజంలో ఏదైనా కార్యక్రమం చేయాలని కొందరు ఉత్సాహవంతులు ముందుకొచ్చినప్పుడు అందరి మద్దతు ఉంటేనే అది సాధ్యమవుతుందని అన్నారు . ప్రస్తుతం తెలంగాణలో ఎవరి కాళ్ళ మీద వారు నిలబడే శక్తి, ఇతరులకు వితరణ చేయగలిగిన శక్తి ఇవాళ తెలంగాణ సమాజానికి వచ్చింది అంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. మౌలిక వసతుల కల్పన అభివృద్ధి సంక్షేమ పథకాలు వీటన్నింటి విషయంలో తనదైన పద్ధతుల్లో భారతదేశానికి ఒక నూతన పరిపాలన విధానాన్ని అందించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ వ్యతిరేక శక్తులు కుట్రలు చేసిన సందర్భంలో తెలంగాణ దీపాన్ని ఆరిపోకుండా ఉంచి ఈ సమాజానికి కెసిఆర్ చేతికి జయశంకర్ సార్, శ్రీకాంతాచారిలు అందించారని కొనియాడారు. 2014కు ముందు మనం చేద్దామన్న పని దొరికే పరిస్థితి లేదని నాడు 15 లక్షల మందికి పైగా ఇతర రాష్ట్రాలకు వలసలు వెళితే నేడు 35 లక్షల మంది ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలస వస్తున్నారని తెలిపారు. అన్ని కులవృత్తులను సమాన రీతిలో ప్రోత్సహిస్తూ ముందుకు వెళుతున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన హయాంలోనే కులవృత్తులకు సముచిత స్థానం లభించిందన్నారు. విశ్వకర్మల సమస్యలన్నీ తన దృష్టిలో ఉన్నాయని ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విశ్వకర్మ భవనాన్ని నిర్మాణానికి ఇప్పటికే 50 లక్షలు మంజూరు చేశామని తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. త్వరలో భవన నిర్మాణం పూర్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిర్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ శ్రీవాణి శ్రీకాంత్ రాజ్, డాక్టర్ రవీంద్ర మోహన్, విశ్వ కర్మ సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు సలేంద్రా చారి,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ,సంఘ గౌరవ అధ్యక్షులు కూరెళ్ల రంగాచారి, శ్రీపాద సోమయ్య, ముది మాణిక్యం వీర బ్రహ్మాచారి, అధ్యక్షులు తౌడోజు సలేంద్రా చారి, ఉపాధ్యక్షులు రంగు దిలీప్ కుమార్, అకారపు పరిపూర్ణాచారి, ప్రధానకార్యదర్శి కొండ గూడూరు లక్ష్మణా చారి, సంయుక్త కార్యదర్శులు మేడారపు బ్రహ్మచారి, బహురోజు ఉపేంద్రా చారి, కోశాధికారి, పర్వతం శ్రీధర్ కుమార్, కార్యవర్గ సభ్యులు, కటకం ప్రభాకరా చారి,భోగోజు లక్ష్మి నర్సింహా చారి, అబ్బోజు జానికి రాములు, మారోజు హరిచంద్ర, చౌడోజు వీరాచారి,పర్వతం సైదాచారి, గుండెపురి ఉపేంద్రాచారి, ఆకారపు బ్రహ్మాచారి, గౌరవ సలహా దారులు శ్రీపాద భాష్కరా చారి, ఉరిమళ్ల బ్రహ్మాచారి, నాగవెల్లి ప్రభాకర్, బ్రహ్మాండ్ల పల్లి వెంకటేశ్వర్లు, న్యాయ సలహా దారులు తోగటి మురళి, మీడియా బాధ్యులు మడూరి బ్రహ్మాచారి. పోలోజు శారద తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

- చెరుపల్లి సీతారాములు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు పిలుపు

నవ తెలంగాణ- వలిగొండ



భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దమని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచే ఏసిన సభలో ఆయన మాట్లాడారు. భగత్ సింగ్ 24 ఏండ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం సోషలిస్టు భావాలతో పనిచేసి బ్రిటిషర్లను గడగడలాడించి నవ్వుతూ ఉరికంభం ఎక్కాడన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు దేశంలో పెరుగుతున్న మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా స్వేచ్ఛ, సమానత్వం కోసం, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు .దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 9ఏండ్ల కాలంలో మత ఉన్మాద చర్యలు పెంచి పోషించడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రయివేటుపరం చేసిందన్నారు. కార్పొరేట్లకు లాభం చేసే విధానాలకు పాల్పడుతుందన్నారు. భగత్ సింగ్ దేశంలో ఉన్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా అందరికీ స్వేచ్ఛ సమానత్వం విద్య వైద్యం కోసం పోరాడడని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దేశవ్యాప్త జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో మూడు యాత్రలు ప్రారంభమయ్యాయని ఈనెల 28న భువనగిరి జిల్లా కేంద్రంలో పెద్ద బహిరంగ సభ జరుగుతుందని 29న ముగింపు సభ హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుందని ఈ సభకు ముఖ్యఅతిథిగా పార్టీ జాతీయ నాయకులు పోలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు ఈ సభలను పార్టీ నాయకత్వం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు లు మాట్లాడుతూ సిపిఎం చేస్తున్న ప్రజా ఉద్యమాలకు పార్టీ కార్యాలయాలు కేంద్రాలుగా ఉంటాయని అన్నారు. చాలా కాలం తర్వాత సీపీఐ(ఎం) సొంత ఆఫీసును ఏర్పాటు చేసుకోవడం మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి ఉపయోగకరంగా ఉంటుందని నిరంతరం ప్రజలకు పార్టీ కార్యాలయం పార్టీ నాయకత్వం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ జెండాను సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత న నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర శ్రీశైలం రెడ్డి తుర్కపల్లి సురేందర్ కల్యాకారి రామచందర్ మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఇర్లపల్లి ముత్యాలు క్షవురా వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేషం, కొండే కిష్టయ్య,గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి ,కర్ణకంటి యాదయ్య,కల్యాకారి ముత్యాలు,కందడి సత్తిరెడ్డి,దుబ్బ లింగం,ఏలే కృష్ణ,కవిడే సురేష్,బుగ్గ చంద్రమౌళి, నాయకులు దొడ్డి భిక్షపతి,వేముల నాగరాజు,రుద్రపల్లి రామలింగం,వివిధ శాఖల కార్యదర్శులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ

శుక్రవారం 24 మార్చి 2023

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని 17వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన దొరేపల్లి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన మృతదేహాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఆదేవిధంగా మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన రైతు పున్నపురాజు సత్తయ్య కరెంటు షాక్‌తో మృతి చెందగా అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్ విండో మాజీ చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు సందినేని వెంకటేశ్వరరావు, బచ్చుపల్లి భుజంగరావు, శ్రీకాంత్ , రాజేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్



మిర్యాలగూడ : ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో అధ్యాపకుడిగా పని చేస్తున్న తుడి వెంకటరెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్యులు సీ.అరుణ జ్యోతి ఆధ్వర్యంలో "రూరల్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్, విత్ స్పెషల్ రిఫరెన్స్ టూ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఇందిరాక్రాంతి పథం" అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం వెంకటరెడ్డికి డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసింది. ఈ సందర్భంగా అధ్యాపకుడు వెంకటరెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.నర్సయ్య ప్రత్యేకంగా అభినందించారు. "చదువుకున్న ప్రతీ వ్యక్తికి డాక్టరేట్ అనేది ఒక కల, దాన్ని సాధించిన వెంకటరెడ్డి అభినందనీయులు' అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కలువల శ్రీనివాస్, ఏఓ సులేమాన్, అహ్మద్, ఇతర అధ్యాపకులు పాల్గొని అభినందించారు.

వెన్ను విరిచిన వాన...

- అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం
- రెండు కోట్లకు దగ్గరలో నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అహర్నిశలు కష్టపడి.. కంటికి రెప్పలా కాపాడుకున్న పంట నిండా మునిగిపోయిందని రైతులు బావురు మంటున్నారు. భారీ వర్షాలకు తడిసిన వరి, మామిడి, నిమ్మ, తదితర పంటలను కాపాడుకోవడానికి రైతులు నానా తండాలు పడుతున్నారు. అప్పు తెచ్చి, పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించిన రైతులను అకాల వర్షాలు తీవ్రంగా నష్టపరిచాయి. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గత 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు కురిసిన వడగండ్ల వానకు జిల్లాలోని వివిధ మండలాలలో వేసిన వరి, పత్తి, మామిడి, నిమ్మ, బత్తాయి, బొప్పాయి, మిర్చి, ఆముదం, మొక్కజొన్న, జొన్నలు, బొబ్బర్లు, సజ్జలు తదితర పంటలు నీట మునగడంతో రైతుల ఆశలపై నీళ్ల చల్లినట్లైంది. రోజుల వ్యవధిలో కోతకు సిద్ధమైన పండ్లు, కూరగాయలు నెలరాలడంతో రైతులు పూర్తిగా నష్టపోయారు. పంట గాలుల తీవ్రతకు వెన్ను విరిగి కింద పడిపోయింది. ఏడాది మామిడి చెట్లలో పూత కాయలు రాలిపోవడంతో అనుకోని నష్టం జరిగింది. ఇంకా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో కర్షకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. మిర్చి రైతుల అవస్థలు వర్ణా తీరం. కోతకు సిద్ధంగా ఉన్న మిర్చి వడగండ్ల వానకు రాలిపోయింది. కోత కోసి కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి పడుతున్న వర్షాలలో పట్టాల కింద ఉంచడంతో బూజు పడుతున్నాయి. ఆరుబయట ఎండబెట్టే పరిస్థితి లేక ఏం చేయాలో తెలియక రైతులు సతమతమవుతున్నారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి విచారణ జరిపించి నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

నమోదైన వర్షం...

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గత 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఐదు రోజులపాటు వర్షం కురిసింది. జిల్లాలో 31 మండలాలలో మూడు రోజులు వరుసగా వర్షం కురిసిన మండలాలు 17 ఉండగా, రెండు రోజులపాటు వర్షం కురిసిన మండలాలు 14 ఉన్నాయి. అత్యధికంగా కనగల్ మండలంలో 59.5 మిల్లీమీటర్ల వర్షం నమోదు కాగా మర్రిగూడ మండలంలో 42.7, అడవిదేవుల పెల్లిలో 34.8 మిల్లీమీటర్లు, తిరుమలగిరి మండలంలో 33.3, దామరచర్ల మండలంలో 30.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యల్పంగా గుండ్లపల్లిలో 4.8 మిల్లీ మీటర్లు, కేతపల్లిలో 5, మాడుగులపల్లిలో 5.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

పంట నష్టం వివరాలు...

గుర్రంపోడు మండలంలో నాలుగు గ్రామాలలో 120 ఎకరాలలో వరి ధాన్యం 12 ఎకరాలలో పచ్చిమిర్చి మొత్తం 132 ఎకరాలలో పంట నష్టం జరిగింది. అదేవిధంగా మర్రిగూడ మండలంలో 173 ఎకరాల వేసిన వరి 30 ఎకరాలు వేసిన పచ్చిమిర్చి, 5 ఎకరాల వేసిన ఆముదం, 85 ఎకరాలలో వేసిన పండ్లతోటలు మొత్తం 301 ఎకరాలలో వేసిన పంటలు నీటి పాలయ్యాయి. నాంపల్లి మండలంలోని 245 ఎకరాలను వేసిన వరి, 87 ఎకరాలు వేసిన మిర్చి, నాలుగు ఎకరాల వేసిన పల్లి, 28 ఎకరాలలో వేసిన జొన్న, మూడు ఎకరాల వేసిన బొబ్బర్లు, ఎకరంలో వేసిన సజ్జలు, 497 ఎకరాల వేసిన ఇతర పండ్ల తోటలు మొత్తం 870 ఎకరాలలో వేసిన పంటకు నష్టం వాటిల్లింది. కరగల్ మండలానికి సంబంధించి 350 ఎకరాలు ఏ వేసిన వరి, 20 ఎకరాల్లో వేసిన పండ్ల తోటలు, మొత్తం 370 ఎకరాలలో పంట నష్టం జరిగింది. వ్యవసాయశాఖ గణాంకాల ప్రకారం మొత్తం 1673 ఎకరాల వేసిన పంటకు నష్టం వాటిల్లింది. పంట నష్టం విలువ సుమారు రెండు కోట్లకు దాదాపుగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఉద్యానవన పంటలు...

మర్రిగూడ మండలంలో 18 హెక్టార్ల వేసిన మామిడి, 6 హెక్టార్లలో చొప్పున వేసిన నిమ్మ, బత్తాయి, కూరగాయలు, 12 ఎకరాల్లో వేసిన ఎండుమిర్చి మొత్తం 44 ఎకరాలలో వేసిన పంట నీట మునిగి 7.29 లక్షల నష్టం జరిగింది. అదేవిధంగా కనగల్లు మండలంలో నాలుగు హెక్టార్లలో వేసిన మామిడి, 44 ఎకరాల వేసిన నిమ్మ మొత్తం 48 హెక్టార్లలో వేసిన పంటకు 8.64 లక్షల నష్టం వాటిల్లింది. గుర్రంపోడు మండలంలో 1.20 హెక్టార్లలో వేసిన కూరగాయల పంటలు, 6.40 హెక్టార్ల వేసిన ఎండుమిర్చి పంట కు నష్టం జరిగి 10.26 లక్షల నష్టం వాటిల్లింది. నాంపల్లి మండలంలో 24 హెక్టార్లలో వేసిన మామిడి, 4 హెక్టార్లలో వేసిన నిమ్మ, 40 ఎకరాల్లో వేసిన బత్తాయి, 10 ఎకరాల్లో వేసిన బొప్పాయి, 72 హెక్టార్లలో వేసిన పుచ్చకాయ, 20 హెక్టాలలో వేసిన కూరగాయలు, 22 హెక్టార్లలో వేసిన ఎండుమిర్చి పంటకు నష్టం జరిగి 30.30 లక్షల నష్టం జరిగింది. అదేవిధంగా నల్లగొండ మండలానికి సంబంధించి నాలుగు హెక్టాలలో వేసిన మామిడి పంటకు నష్టం జరిగి 72 వేల నష్టం ఏర్పడింది.


వివరాలను ప్రభుత్వానికి పంపించాం

సుచరిత (జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్)

ఏ రోజుకు ఆ రోజు పంట నష్టం పై సర్వే చేపిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,673 ఎకరాలలో పంట నష్టం జరిగినట్టు ప్రాథమిక అంచనా వచ్చింది. వివరాలను ప్రభుత్వానికి పంపించాం. నష్టపరిహారాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

నష్టపరిహాన్ని చెల్లించి రైతులను ఆదుకోవాలి

బందా శ్రీశైలం(రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు)



వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖలు గ్రామస్థాయిలో సర్వే చేసి పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి వెంటనే పంపాలి. వరికి 25 వేలు, పత్తికి 30 వేలు ఇతర పంటలకు 20 వేల ఇచ్చి ఆదుకోవాలి. రాబోయే కాలానికి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఉచితంగా అందజేయాలి. గతంలోని పంట రుణాలను మాఫీ చేయాలి.

జన చైతన్య యాత్రలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్.లక్ష్మీనారాయణ


చండూర్

నవతెలంగాణ-చండూర్

బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలనకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం చండూర్ మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జన చైతన్య యాత్రలో భాగంగా నల్లగొండ జిల్లాలో 26, 27,28 తేదీలలో మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్, చిట్యాలలో భారీ సభలు జరగనున్నాయని తెలిపారు. ఈ జన చైతన్యయాత్ర సభల జయప్రదానికి ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, మేధావులు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను బీజేపీ ప్రభుత్వం తెస్తుందని, బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి కోతలు పెట్టి పెట్టుబడుదారులకు రాయితీలు ఇచ్చారని విమర్శించారు. ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెడుతూ దాడులు చేస్తూ నిరంతరం వేధిస్తున్నారన్నారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయడానికి సీపీఐ(ఎం) రాష్ట్ర వ్యాప్తంగా జనచైతన్య యాత్ర నిర్వహిస్తుందని తెలిపారు. ఈ యాత్రల జయప్రదానికై జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన కరపత్రం, పోస్టర్, జీపు జాత ద్వారా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, నాయకులు పోలే సాంబయ్య, పిట్టల వెంకన్న, సాయం కృష్ణయ్య, ఎన్.నరసింహ, బీ.సుమన్ తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండరూరల్


మిర్యాలగూడ

నల్లగొండరూరల్ : ఈనెల 27 నుండి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. గురువారం కనగల్లు మండల కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సైదులు, కానుగు లింగస్వామి, ఎండీ. అక్రమ్, శివలీల తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఈనెల 26న మిర్యాలగూడలో జరిగే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని బాపూజీనగర్‌లో కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. అనంతరం వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలన్నారు. సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం అన్ని వర్గాలు ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈనెల 26న సాయంత్రం నాలుగు గంటలకు మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద జన చైతన్య యాత్ర బహిరంగ సభ జరుగుతుందని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్.శివ రాజు పాల్గొన్నారు.


మిర్యాలగూడ బంగారిగడ్డలో...

బంగారిగడ్డలో...

ఈనెల 26న మిర్యాలగూడలో జరిగే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆయూబ్ కోరారు. గురువారం పట్టణంలోని బంగారిగడ్డలో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. అనంతరం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గుండ్లబోయిన మల్లయ్య, నక్కా లక్ష్మమ్మ, నగూర్ మీరా, బీబమ్మ, సోమయ్య, శాలమ్మ రాములు, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం చిట్యాలలోని వ్యవసాయ మార్కెట్‌లో చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మందికి 17.50 లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సిలువేరు మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

కూలీల హాజరుకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు పనులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ పీడీ కాళిందిని గురువారం ఒక ప్రకటనలో సంబంధిత సిబ్బందికి సూచించారు. పే ఆర్డర్ జనరేషన్ కూడా 74.42 శాతంగానే ఉందని, అన్ని మండలాలలో 100 శాతం పీఆర్ జనరేట్ చేయాలని పేర్కొన్నారు. అందుకోసం ప్రత్యేకంగా మండలానికి ఒక స్పెషల్ అధికారిని నియమించినట్లు తెలియజేశారు.

స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లించాలి

- డీఆర్డీఓ పీడీ కాళిందిని

నవతెలంగాణ-కట్టంగూర్

మహిళా సంఘాల సభ్యులు స్త్రీనిధి రుణాలను సకాలంలో చెల్లించాలని డీఆర్‌వో పీడీ కాళిందిని సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సమైక్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలో స్త్రీనిధి రుణాలు అధిక శాతం బకాయిలై ఉన్నాయని వాటిని ఈ నెల 25వ తేదీ లోపు వసూలు చేయాలని వీఎవోలు, మహిళా సంఘాల అధ్యక్షులకు తెలిపారు. అంతకుముందు మండలంలోని కలిమెర, పరడా, మునుకుంట్ల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పిటిసి తరాల బలరాములు, డిపిఎం మోహన్ రెడ్డి, ఎంపీడీవో పోరెల్ల సునీత, ఎంపీఓ అత్తర్ ఫర్వేజ్ ,ఏపీవో రామ్మోహన్, ఎపిఎం వినోద పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

నెలాఖరులోగా సీఎంఆర్‌ను పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రవి సీజన్ 2021- 22కు సంబంధించి జిల్లాలో 3,27,654 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇప్పటివరకు 90 శాతం బియ్యం సేకరణ జరిగిందని, మిగిలిన 10 శాతం ఈనెల 31వ తేదీలోగా అందివ్వాలని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు. గురువారం నల్లగొండలోని ఎఫ్సీఐ గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట పవర్ సరఫరాలశాఖ డీఎం. నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రాకాసి చేపలతో మత్స్య కారులకు నష్టం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గల పెద్ద చెరువులో గురువారం మత్స్యకారులకు రాకాసి చేపలు కుప్పలు కుప్పలుగా లభించడంతో మత్స్యకారులు అవాక్కయ్యారు. పెట్టుబడి పెట్టి చేపలను పెంచి తీరా చేపలను పడదామని చెరువులో గురువారం వలలు వేసిన మత్స్యకారులకు చేపలు పడుతుండగా చెరువులో వింతైన కొత్త రకం రాకాసి (డెవిల్) చేపలు కుప్పలు కుప్పలుగా వలలకు చిక్కుకున్నాయి. గత వర్షాకాలంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన చేప పిల్లలను అందించి చెరువులో వదిలారు. అయితే ఈ చేపలు పెరగకుండా అలాగే ఉండిపోయాయి. పిల్లాయిపల్లి కాలువ నీటి ద్వారా ఈ రాకాసి చేపలు చెరువులోకి వచ్చి చెరువులోని ఇతర చేపలను బ్రతకనివ్వకుండా చేశాయని మత్స్యకారులు లబోదిబో అంటున్నారు. ప్రభుత్వం మాకు ప్రతి సంవత్సరం ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నప్పటికీ గత సంవత్సరం నుంచి మా చెరువులో ఈ కొత్త రకం చేపలు వచ్చి ప్రభుత్వం ఇచ్చిన చేప పిల్లలను తినేస్తున్నాయనీ, ఈ రాకాసి చేపల వలన చెరువులో చేప పిల్లల ఎదుగుదల లేక నష్టపోయామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రాకాసి చేపల వల్ల ఇప్పటికే మాకు రెండు లక్షల రూపాయల నష్టం జరిగిందని మత్స్య కారులు ఆవేదన వ్యక్తం చేశారు.

గాలి ప్రేమలతకు సీపీఐ(ఎం) సంతాపం

- చెరుపల్లి, జూలకంటి, తుమ్మల, ముదిరెడ్డి నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి గాలి నరసింహ సతీమణి ప్రేమలత రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మండల పరిధిలోని



గోపులయపల్లిలో ఆమె స్వగృహంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు, పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లూరీ యాదగిరిగౌడ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, నారాబోయిన, శ్రీనివాస్, సీపీఐ(ఎం) నాయకులు పుల్లంల అచ్చాలు, మాజీ లెక్చరర్ మీనయ్య దండు రవి శంకర్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఆరోగ్యవంతులు చేయడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్



రాష్ట్రంలోని మహిళలందరినీ ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య కేంద్రం, ఐటిపాములలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, నియోజకవర్గంలో స్థానిక పీహెచ్‌సీలో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. మహిళలందరికీ మెరుగైన వైద్య సేవలందేలా సిబ్బంది కృషి చేయాలని, ప్రతి మహిళా హెల్త్ ప్రొఫైల్‌ని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఐటిపాముల రైతు వేదికలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కంటి పరీక్షల నిర్వహణ, అద్దాల పంపిణీ, స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎంహెచ్ఓ కొండల్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, వైద్యాధికారి శ్వేత, సిబ్బంది ఉన్నారు.

27న చిట్యాలకు జనచైతన్య యాత్ర

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాదంపై పోరుయాత్ర చేస్తున్న సీపీఐ(ఎం) జనచైతన్యయాత్ర బహిరంగ సభ మార్చి 27 న చిట్యాలకు చేరుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య దేశంగా ఉన్న బారతదేశాన్ని మతోన్మాదం వైపు, రాజ్యాంగాన్ని మార్చేసి మనువాదం వైపు నడిపిస్తుందని విమర్శించారు. బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద, మనువాద, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ మార్చి 17 నుండి బయలుదేరిన జనచైతన్యయాత్ర మార్చి 27 సాయంత్రం చిట్యాల మండలానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు చిట్యాల మండలంలోని ప్రజలంతా తరలిరావాలని, దేశసమైక్యతా, సామరస్యాన్ని కపాడటానికి సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. నారబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, అరూరి శ్రీనివాస్, పామనుగుల్ల అచ్చాలు, శీల రాజయ్య రుద్రారపు పెద్దలు, బొబ్బిలి సుదాకర్‌రెడ్డి, మాదరబోయిన వంకన్న, మేడి సుగుణమ్మ, చిరబోయిన వెంకన్న, జిట్ట స్వామి, అవిశెట్టి నర్సింహ్మ, చంద్రమౌళి, గోదుమగడ్డ మల్లారెడ్డి, కడగంచి నర్సింహ్మ వెంకటరెడ్డి, తిరుపతి, బద్దుల మమత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

- జడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- 18 గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడు ప్రత్యేక గుర్తింపు, సన్మానాలు, అవార్డులు అందుతాయని జడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం పురస్కరించుకుని నార్కట్‌పల్లి మండలంలోని 18 గ్రామపంచాయతీల నుండి ఎంపిక కాబడిన గ్రామ పంచాయతీలకు పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిధులుగా హాజరై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించి జ్ఞాపికనను అందజేశారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రావాల్సిన వాటాలో మన రాష్ట్రానికి నిధులు ఇస్తుందని దేశంలోనే అత్యధిక అవార్డులు పొందిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండగోని యాదగిరిగౌడ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

అవార్డులు పొందిన గ్రామపంచాయతీలు ఇవే

జువ్విగూడెం, ఏనుగులదోరి, నక్కలపల్లి, అపురవాణి, నార్కట్‌పల్లి, బి.వెల్లెంల, యల్లారెడ్డిగూడెం, మాంద్ర, అక్కినపల్లి, చిన్నతుమ్మలగూడెం, చెరువుగట్టు, ఏ.పి.లింగోటం, చిప్పలపల్లి, శేరిబావిగూడెం, పోతినేనిపల్లి, యం.యడవల్లి, బాజకుంట, దాసరిగూడెం గ్రామపంచాయతీలు అవార్డులు పొందాయి.

మూడేండ్లలోనే బ్యాంకు పురోగతి

- రాష్ట్రంలో రెండో స్థానంలో నల్లగొండ డీసీసీబీ
- నేడు సహకార ఆత్మీయ బంధువుల సమ్మేళనం
- చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



మూడేళ్ల కాలంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కనీవినీ ఎరుగని స్థాయిలో పురోగతిని సాధించి రూ.900 కోట్లు ఉన్న టర్నోవర్ ప్రస్తుతం రూ.2,200 కోట్లకు చేరిందని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గురువారం వెల్లడించారు. రూ.400 కోట్ల డిపాజిట్లు ఉన్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకును రూ.570 కోట్లకు పెంచడంతో పాటు బ్యాంకు ఎన్పీఏను 6.55 శాతం నుంచి 2 శాతానికి తగ్గించి రాష్ట్రంలో రెండోస్థానంలో నిలిపామని తెలిపారు. మూడేళ్ల క్రితం బ్యాంకు లాభాలు రూ.3కోట్లు ఉంటే ప్రస్తుతం రూ.65 కోట్ల లాభాలను సాధించామని పేర్కొన్నారు. దేశంలో ఏ బ్యాంకు ఇవ్వని విధంగా భూమిని తనఖా పెట్టుకుని విద్యారుణం, విదేశీ రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 905 మందికి రూ.138 కోట్లు అందించామని తెలిపారు. కర్షకమిత్ర పథకం ద్వారా 3వేల మందికి రూ.210 కోట్లు రుణాలు, దీర్ఘకాలిక రుణాలను 5 వేల మందికి, రూ.350 కోట్లు అందించామన్నారు. బంగారు ఆభ రణాలపై ఇచ్చే రుణాలను రూ.120కోట్ల నుంచి రూ.274 కోట్లకు పెంచినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 16 ఏటీఎంలతో పాటు మొబైల్ ఏటీఎంలను ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకు ఎదుగుదలకు సహకరించిన మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులకు, బ్యాంకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డీసీసీబీ పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టి మూడేళ్లు నిండిన సందర్భంగా ఈ నెల 24న నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులో గల లక్ష్మి గార్డెన్స్‌లో సహకార బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జనరల్ బాడీ సమావేశం ఉంటుందన్నారు. 12 గంటల నుండి సహకార బంధువుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని చెప్పారు. ఈ సమ్మేళనానికి మంత్రి జగదీశ్‌రెడ్డి, టెస్కాబ్ చైర్మెన్ కొండూరు రవీందర్రావు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల అధ్యక్షులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జడ్పీ చైర్మెన్లు, డీసీఎంహెచ్ చైర్మెన్‌లు, డీఎల్‌డీఏ చైర్మెన్లు, మదర్ డైరీ చైర్మెన్‌లు, మున్సిపల్ చైర్మెన్లు, రైతుబంధు అధ్యక్షులు, పాల్గొంటారని తెలిపారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
శుక్రవారం 24 మార్చి 2023

బార్ అసోసియేషన్ ఎన్నికల వ్యాలీడ్ లిస్ట్ ప్రకటన

కోదాడరూరల్:బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్లో భాగంగా గురువారం వ్యాలిడ్ నామినేషన్ లిస్ట్‌ను కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు చీఫ్ ఎలక్షన్ అధికారి మంత్రి ప్రగడ రాజారాం, అసిస్టెంట్ చీఫ్ ఎలక్షన్ అధికారి మంద వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లిస్ట్ ప్రకారం ప్రెసిడెంట్ పోస్ట్‌కుగాను దేవబత్తిని నాగార్జునరావు, తమ్మినేని హనుమంత రావు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఉసిరికాయల రవికుమార్‌లు, వైస్ ప్రెసిడెంట్‌గా గట్ల నరసింహారావు, సిహెచ్.బాల నర్సయ్య, సాదు శరత్‌బాబు, గాలి శ్రీనివాస్ నాయుడు, చింతకుంట్ల రాంరెడ్డి, జాయింట్ సెక్రెటరీగా టీ.సీతారామరాజు, ఎండీ.నయీమ్, కోశాధికారి పోస్టుకు ఎస్‌కే. కరిముల్లా, వేల్పుల మోష, స్పోర్ట్స్ అండ్ సెక్రటరీగా అర్వపల్లి పవన్ కుమార్, వేల్పుల మోష, తాటి మురళి తదితరులు ఉన్నారని పేర్కొన్నారు.

'నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్న ప్రభుత్వం'

నవతెలంగాణ- చివ్వేంల

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డు పేపర్ లీకేజీతో నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడుతోందని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు సుమన్ నాయక్ విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నా పత్రం లీకుల వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. అవకతవకలకు పాల్పడి అభ్యర్థుల మనోవేదనకు కారణమైన పేపర్ లీక్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగ నాయక్, గణేష్, అభి, శివ తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మార్చి 25న కోదాడలో జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. పట్టణంలో గురువారం సుందరయ్య భవన్‌లో టౌన్ పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మార్చి 17న వరంగల్‌లో బయలుదేరిన జన చైతన్య యాత్ర ఖమ్మం జిల్లాలో పర్యటిస్తూ మార్చి 25న కోదాడ పట్టణంలోకి వస్తుందని తెలిపారు. ఈ జన చైతన్య యాత్ర సందర్భంగా పట్టణంలో రంగా థియేటర్ చౌరస్తా దగ్గర బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభను ప్రజలు, కార్మికులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు కలిసి జయప్రదం చేయాలని కోరారు. ఈ జన చైతన్య యాత్రకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని వారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు జే. నరసింహారావు, సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ఎం.ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, కర్లకోటి నవీన్, వేనేపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో...

అనంతగిరి మండల కేంద్రంలో మార్చి 25న నిర్వహించే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జుట్టు కొండ వీరయ్య, గోపతి బిక్షమయ్య, కే.వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ ఆశయాలు సాధించాలి

ఈదర సత్యనారాయణ ఆశయాలు ప్రతి ఒక్కరూ సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఈదర సత్యనారాయణ మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం సత్యనారాయణ నివాసంలో ఆయన



చిత్రపటానికి నాగార్జున్‌రెడ్డి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించి మాట్లాడారు. పార్టీకి ఆయన చేసిన సేవల గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరావు, సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ఎం.ముత్యాలు, సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, సీపీఐ(ఎం) అడ్వకేట్ వీ.రంగారావు, ఉయ్యాల నరసయ్య, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్రాలలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



- టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్:ఎన్నికలెప్పుడొచ్చినా కేంద్రం, రాష్ట్రాల్లో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హత్ సే హత్ జోడో యాత్ర గురువారం పెన్‌పహాడ్, మాచారం, అనిరెడ్డిగుడెం గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్య పరిష్కరిస్తామని, తొమ్మిదేండ్లుగా రాష్ట్రాన్ని పరిపాలిస్తూ అవినీతికి పాల్పడుతున్న కల్వకుంట్ల కుటుంబానికి ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. లిక్కర్ స్కాంలో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కవితను సీఎం కేసీఆర్ తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొండేటి పవన్, గద్దల నాగరాజు, నాయకులు ముదిరెడ్డి యల్లారెడ్డి, యాట ఉపేందర్, కుందూరు వెంకటరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, మామిడి శ్రీనివాస్, వగ్గు దేవయ్య, షఫీఉల్లా, నామ ప్రవీణ్, షేక్ ఫరుక్, నూనావత్ సైదులు, సైదా, బోల్లక సైదులు, వెంకన్న, జానయ్య జానయ్య, లింగయ్య వెంకన్న, లింగానాయక్, మంగతా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 25,26 తేదీల్లో జిల్లాలో జరిగే సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. జన చైతన్య యాత్ర పోస్టర్‌ను గురువారం స్థానిక సుందరయ్య నగర్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలపై ప్రజలను చైతన్యం చేయడం కోసం యాత్ర జరుగుతుందన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలపై భారాలు మోపుతూ పెద్దలకు రాయితీలు కల్పిస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లో ఎండగట్టడం కోసం జరుగుతున్న యాత్రకు బిజేపీయేతర పార్టీలు, సంఘాలు, సంస్థలు మద్దతు ఇచ్చి యాత్ర విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న, శాఖ నాయకులు లక్ష్మయ్య,శ్రీనివాస్, కృష్ణయ్య ,రాములమ్మ,అనసూర్య, సునీత,అరుణ బిబమ్మ, తదితరులు పాల్గొన్నారు.



టీఎస్పీఎస్సీ పేపర్స్ లీకేజీ పై సమగ్ర విచారణ జరపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ ద్వారా జరిగిన గ్రూప్ వన్,ఏ.ఈ మరియు ఇతర ఉద్యోగాల పరీక్షల పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్స్ లీకేజీ సమగ్ర దర్యాప్తు జరిపించాలని దోషులను కఠినంగా శిక్షించాలని,విచారణ అంశాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నలాల భావి సెంటర్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్స్ లీకేజీ ఘటన రోజుకొక మలుపు తిరుగుతుందన్నారు. టీఎస్పీఎస్సీ విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్ లో ఉద్యోగాలు సాధించాలనే దృక్పథంతో సంవత్సరాల తరబడి కోచింగ్ తీసుకొని పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి సమయం అంతా ఉద్యోగం సంపాదించాలనే ఆశతో ప్రిపరేషన్ అయి క్వాలిఫై సాధించిన నిరుద్యోగులకు పేపర్స్ లీకేజీ ద్వారా జరిగిన అన్యాయాన్ని ఎవరు పూడ్చలేనిదని పేర్కొన్నారు. అత్యున్నత మైన టిఎస్పిఎస్సి లో ఇలాంటి లీకేజీ ఘటనలు జరగడం ద్వారా ఉద్యోగాల కోసం ఎదురుచూసే అభ్యర్థులకు టీఎస్పీఎస్సీ మీద ఉన్న నమ్మకం పోతుందన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనలో సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. పేపర్స్ లీకేజీ ఘటన పారదర్శకంగా విచారణ జరిపి నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పేపర్స్ లీకేజీ కేసులో నిజనిజాలను ప్రజల ముందు ఉంచి ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవాలన్నారు.ఉద్యోగాలు వస్తాయని ఆశతో చూస్తున్న అభ్యర్థులకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, మేకనబోయిన శేఖర్,జె. నరసింహారావు, చినపంగి నరసయ్య,వీరబోయిన రవి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వినోద్, సిపిఎం పట్టణ నాయకులు వల్లపుదాస్ సాయికుమార్, మామిడి సుందరయ్య, నల్లమేకల అంజయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కల్లుండి చూడలేని ప్రతిపక్షాలు

- ఎంపీపీ నెమ్మాది భిక్షం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ప్రతిపక్ష నాయకులు కల్లుండి చూడలేని వారని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండల పరిధిలోని అనతారం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్నవన్నీ అభూతకల్పనలన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగందర్, పిఏసిఏస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు కొండ జానకిరాములు, పొదిల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, గుర్రం అమృతారెడ్డి, కట్ల నాగార్జున, మామిడి పరందాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఆటలు తెలంగాణలో సాగవు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి

నవతెలంగాణ-పాలకీడు

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఆటలు కొనసాగవని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి స్పష్టం చేశారు. మండలంలో ఆ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను తెలంగాణ సమాజం తిప్పి కొడుతుందన్నారు. గడపగడపకు బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును వివరించాలన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, భోగాల వీరారెడ్డి, పసుపులేటి సైదులు, ప్రేమ్‌కుమార్, అందే వెంకటేశ్వర్లు, తీగల వెంకటరెడ్డి, మరియదాసు, మల్లెపెల్లి కోటయ్య, మునగాల సైదిరెడ్డి, కొత్త వీరారెడ్డి, కృష్ణానాయక్, రాజశేఖర్, మంద నాగయ్య, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-మునగాల

రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నారాయణగూడెంలో గురువారం కంటి వెలుగు రెండవ విడత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు క్యాంప్ వైద్యాధికారి కత్తి రవళి మాట్లాడారు. కంటి వెలు గు క్యాంప్ మేనేజర్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం ఏప్రిల్ 6వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు క్యాంపు మేనేజర్ లింగం రామకృష్ణ, హెల్త్ సూప ర్వైజర్లు శ్రీనివాస్, వినోద, పంచాయితీ కార్యదర్శి మోధాల రజిత, వార్డ్ మెంబర్లు మంగయ్య, సీతయ్య, గోపాల్‌రెడ్డి, శంబమ్మ ఉపేంద్ర, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవాలి: సీడీపీఓ

మునగాల :ప్రతి ఒక్కరూ చిరు ధాన్యా లను ఆహారంగా తీసుకొని తమలో రోగ నిరోధక శక్తి పెరిగేలా చూసుకోవాలని కోదాడ సీడీపీఓ విజయ చంద్రిక తెలిపారు. చిరు ధాన్యాల వినియోగంపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ర్యాలీని గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ మునగాల సూపర్వైజర్ అంజమ్మ, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి సునీత, ఏఎన్ఎంలు సుజాత, లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు సంధ్యారాణి, మణెమ్మ, రూప, మణి, ఎల్లమ్మ, కమల పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ- ఆత్మకూరుఎస్



మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం ఎస్పీ రాజేంద్రప్రసాద్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డ్స్, కేసుల నమోదు స్థితిగతులు, గ్రామ రిజిస్టర్స్, సస్పెక్ట్ షీట్స్, స్టేషన్ భౌగోళిక స్థితిగతులు, కేసుల నమోదు, పోలీస్ స్టేషన్ నందు ఫంక్షనల్ వర్టికల్ అమలు మొదలు అంశాలను పరిశీలించారు. సిబ్బంది కవాతును సిబ్బంది యూనిఫాం, కిట్టు సామగ్రిని తనిఖీ చేశారు. అనంతరం సిబ్బంది సమస్యల గురించి అడిగి, ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తేవాలని సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. అపరిచితుల గురించి సమాచారాన్ని సేకరించే విధంగా ప్రజలతో అనుసంధానం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సోమ్ నారాయణ్ సింగ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఎస్ఐ యాద వెందర్ రెడ్డి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లాలి



- మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా గడపగడపకు తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. హాత్ సే హాత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కౌన్సిలర్లు కోటిరెడ్డి, షాబుద్దీన్, గంధం యాదగిరి, గరినే శ్రీధర్, సుబ్బారావు, బాగ్దాద్, భజన్, కాంపాటి శ్రీను, డేగ శ్రీధర్, పాలూరి సత్యనారాయణ, మాతంగి బసవయ్య, లక్ష్మీనారాయణ, రజనీకాంత్, రవినాయక్, సైదిబాబు, దాదావలి, షమ్మీ, ఖాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

25న మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఈనెల 25వ తేదీన హుజూర్‌నగర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతగాని లక్ష్మమ్మ, పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ, మండల నాయకులు తెలిపారు. గురువారం సభ జరగనున్న ప్రదేశంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు వస్తున్నట్లు తెలిపారు. ఆరోజు 9 గంటలకు పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నుండి బైకు ర్యాలీ ఉంటుందని చెప్పారు. అనంతరం 10 గంటలకు సభ ప్రారంభమవుతాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభ విజయవంతం చేయడానికి పార్టీలోని ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చిట్యాల అమర్నాథరెడ్డి, బెల్లంకొండ అమర్, మండల అధ్యక్షుడు మడెం గోపిరెడ్డి, జెడ్పీటీసీ సైదిరెడ్డి, కడియం వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు జక్కుల సంబయ్య, గుండా వని కుమారి, మహిళా కమిటీ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మ, సోమగారి ప్రదీప్, దోతిరెడ్డి నవీన్, రామకృష్ణ, జడ అంజి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

'దేశగతిని మార్చేందుకు బీఆర్ఎస్ కీలకపాత్ర'



నవతెలంగాణ-కోదాడరూరల్

దేశగతిని మార్చేందుకు కీలక పత్ర పోషించేది బీఆర్ఎస్ పార్టీనే అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని కాపుగల్లు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 6 వేల మంది బీఆర్ఎస్ శ్రేణులతో నిర్వహించిన మండల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్యఅతిధులుగా హాజరై మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనలను క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడం కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి పథకం ద్వారా ఒక కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పాఠశాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, మండల పార్టీ అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, వైస్ ఎంపీపీ రాణి బ్రహ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, అనంత సైదయ్య, మండలంలోని అన్ని సొసైటీల చైర్మెన్లు, పాలకవర్గ సభ్యులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మండల పార్టీ నాయకులు, అన్ని గ్రామలశాఖ అధ్యక్ష కార్యదర్శులు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కేసీఆర్‌ది నియంతృత్వ పాలన

- వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న

నవతెలంగాణ- తుంగతుర్తి



రాష్ట్రంలో కేసీ ి ఆర్ నియంతృత్వ పాలన కొనసాగుతోందని ఇదేమని ప్రశ్నించిన వారిపై దాడులు అక్రమ కేసులు పెడుతున్నారని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ ఏపూరి సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ 92వ వర్ధంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి వీరమరణం పొందిన భగత్ సింగ్,రాజ్గురు,సుఖదేవ్ల పోరాట కథలు నేటి యువతరం తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్టీపీ అధ్యక్షుడు చింతకుంట్ల పరమేష్, ఎల్లయ్య గౌడ్, శంబయ్య, శ్రీనివాస్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులోని చెట్ల అమ్ముకున్న సర్పంచ్ పై అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో చెరువు లో పెంచిన చెట్ల ను ఎలాంటి తీర్మానాలు లేకుండా సర్పంచ్ అమ్ముకున్నాడని వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఎర్ర కుంటలో ఎన్నో ఏండ్లుగా పెంచిన తుమ్మ వేప చెట్లతో పాటు అంగన్వాడీ పాఠశాల ఆవరణలో ఉన్న భారీ వేప చెట్టును గ్రామ సర్పంచ్ నూతనకల్ మండలానికి చెందిన వ్యాపారికి రూ.30వేలకుపైగా అమ్మగా వ్యాపారి భారీ చెట్ల ను నరికినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీకి వచ్చిన అభివృద్ధి నిధులు సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులకు తెలియకుండా దుర్వినియోగం చేస్తున్నట్లు వార్డు సభ్యులు ఫిర్యాదులో తెలిపారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న సర్పంచ్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వార్డు సభ్యులు సంద్యాల సైదులు, మడ్డి మల్లేష్, సందీప్, కోటేష్,బయ్య అరుణ, అనిత, తదితరులు ఉన్నారు.

స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని ధర్నా

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని అరూరు గ్రామం నుండి వేములకొండ వరకు నిర్మించిన రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఆర్అండ్ బి అధికారులు రోడ్డు సమస్యను గుర్తించి స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండారు నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర నరసింహ, కసీర బోయిన లింగయ్య, పోలేపాక చిమ్మయ్య, వేముల ఎట్టయ్య, బీజేపీ నాయకులు ఎలిమినేటి వెంకటేష్, ఆవుల బిక్షపతి, రాందాస్, సుర్కంటి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


'తీన్మార్ మల్లన్న అరెస్టు అప్రజాస్వామికం'

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజలు ఎదర్కొంటున్న అనేక సమస్యలను క్యూ న్యూస్ చానల్ ద్వారా వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టు తీన్మార్ మల్లన్న ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు, సుధా గాని ఫౌండేషన్ చైర్మెన్ సుధాగాని హరిశంకర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను ఎలుగెత్తి చాటుతున్న జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం ఉద్దేశకపూర్వకమేనని ఆరోపించారు. మల్లన్న అక్రమ అరెస్ట్ ను పూర్తిగా కండి స్తున్నమని చెలిపారు

వాగు..కనుమరుగు

- కబ్జా చేసి ప్రహరీ నిర్మాణం
- చెరువులకు నీరు చేరుట కష్టమే.!
- హారిక ప్యాకేజేస్ కంపెనీ నిర్వాహకం
- వార్త రాస్తే...లీగల్ నోటీసులు పంపిస్తానని బెదిరింపు
- అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు



వాగులు,వంకలను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. వాగుల్లో ఉన్న ఇసుక ను తోడుతున్న వైనం ఒకవైపు ఉంటే.. వాగుల రూపాన్ని మాయం చేసే తీరు మరొక వైపు ఉంది.వర్షాలు పడితే వచ్చే నీరు చేరువలో చేరుతుంది.తద్వారా ఆ చెరువు చుట్టూ పక్కల ఉన్న భూములకు సాగునీరు అందుతుంది. వాగు గొంతుకు అడ్డుకట్ట వేస్తూ దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నారు.

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి రెవిన్యూ పరిధిలోని ఆరెగూడెం గ్రామ శివారులో ఉన్న పెద్ద వాగు కబ్జాకు గురవుతుంది.తరతరాలుగా వర్షం నీరుతో ప్రవహిస్తున్న పెద్ద వాగు ను పక్కనే ఉన్న కంపెనీ యజమాని యధేచ్ఛగా కబ్జా చేసి నిర్మాణం చేస్తున్నారు. హారిక ప్యాకేజీస్ కంపెనీ 2004 సంవత్సరంలో రైతు నుండి భూమి కొనుగోలు చేసి కంపెనీ నిర్మించారు. ఆ సమయంలో వాగు ఉన్న విషయం కంపనీ యాజమాన్యానికి తెలుసు.19 ఏండ్ల తర్వాత పక్కనే ఉన్న వాగు పై కన్ను పడింది.ఇంకేం కబ్జా చేసి యదేచ్ఛగా నిర్మాణం చేస్తూ వాగు రూపం లేకుండా చేస్తున్నారు.

చెరువులోకి నీరు చేరడం కష్టమే

పెద్ద వాగులోకి దివిస్ కంపనీ వెనక ఉన్న భూముల నుండి వర్షం నీరు వచ్చి చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులో ఉన్న చెరువులోకి చేరుతుంది.కంపనీ యాజమాన్యం వాగును కబ్జా చేయడంతో నీరు వచ్చే పరిస్థితి లేదు.ఇక వాగుపై నిర్మాణం చేసే దగ్గర పైభాగం వైపు ఉన్న వ్యవసాయ భూముల్లో నీరు వెళ్లే అవకాశం ఉంది.

నిబంధనలు తుంగలో తొక్కి

వాగులపై,నాలలపై ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని నిబంధనలు ఉన్న కూడా అవేమీ పట్టించు కోకుండా వాగును కబ్జా చేసి నిర్మాణం చేస్తున్నారు.ఇరిగేషన్ జీఓ ల ప్రకారం వాగులను ఆక్రమించిన,నిర్మాణం చేసిన నేరం.అయిన కంపెనీ యాజమాన్యం ఇవేమీ పట్టించుకోకుండా నిర్మాణం చేసి వాగును కనుమరుగు చేస్తుంది.చుట్టూ పక్కల రైతులు గగ్గోలు పెడుతున్న కూడా నిర్మాణం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.తక్షణమే ఇరిగేషన్ అధికారులు,రెవిన్యూ అధికారులు స్పందించి వాగు పై చేస్తున్న నిర్మాణాలను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఇక వాగు కబ్జా చేసి నిర్మాణం చేస్తున్నారని వివరణ కోసం కంపెనీ యజమాని ప్రసాద్ ను సంప్రదిస్తే..వాగు నాకు పట్టా ఉంది.ఎక్కడ కబ్జా చేయలేదు.తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డికి, బండి సంజేల్ కి నోటీసులు ఇచ్చినట్టు మీరు వార్త రాస్తే మీకు లీగల్ నోటీసులు పంపిస్తానని బెదిరించడం కొస మెరుపు..

నిర్మాణం మొదలు పెట్టినప్పుడే చెప్పినం
మాజీ సర్పంచ్, జాల మల్లేశ్

హారిక కంపెనీ యాజమాన్యం వాగుపై నిర్మాణం చేస్తున్నప్పుడే గ్రామస్తులము చెప్పడం జరిగింది. వాగు పై నిర్మాణం చెయ్యొద్దు.వాగు ఎలా ఉందో అలానే వదిలి పెట్టాలని సూచించాము.కానీ కంపెనీ యజమాని మా గ్రామస్తుల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా నిర్మాణం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

వాగు నా పట్టా భూమి....కంపెనీ యజమాని ప్రసాద్

నేను 2004 సంవత్సరంలో పంతంగి గ్రామానికి చెందిన ఓ రైతు నుండి కొనుగోలు చేశాను.సెంటు భూమి కూడా వాగు ను అక్రమించ లేదు. నాకు ఉన్న భూమిలో నిర్మాణం చేస్తున్నాను.అది నా పట్టా భూమి.

పట్టా భూములైనా వాగులను ఆక్రమిస్తే చట్టరీత్యా నేరం
ఇరిగేషన్ డిఈ, రాజవర్ధన్ రెడ్డి చౌటుప్పల్

వాగులను, నాలాలను ఎవరు కబ్జా చేసినా చట్టరీత్య చర్యలు తీసుకుంటాం. పట్టా భూములైనా సరే వాగులను కూల్చేసే అధికారం ఎవరికి లేదు. వాగులపై అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులో పెడతాం. రెవిన్యూ అధికారుల సహకారంతో సర్వే చేసి, వాగులో నిర్మాణం చేస్తున్న వారిపై పోలీస్ ఫిర్యాదు చేసి కేసు నమోదు చేస్తాం. ఆక్రమిత కట్టడాన్ని కూల్చివేసేలా చర్యలు తీసుకుంటాం.

సర్వే చేసి చర్యలు తీసుకుంటాం.
చౌటుప్పల్ తహసిల్దార్, శ్యామ్ సుందర్ రెడ్డి

వాగులను ఆక్రమించి నిర్మాణాలు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. సర్వేయర్లు పంపించి సర్వే చేయించి నివేదిక ఆధారంగా నిర్మాణం చేపడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, ఆ నిర్మాణాన్ని తొలగిస్తాం.

దేశానికి బీజేపీ ప్రమాదకరం

- 28న భువనగిరిలో జనచైతన్య యాత్ర బహిరంగసభను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చౌటుప్పల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశానికి ప్రమాదకరంగా మారిందని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం చీరిక సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సీతారాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సంక్షేమం, లౌకిక ప్రజాస్వామ్యం, మతసామరస్యం, సామాజిక న్యాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనచైతన్య యాత్ర ఈ నెల 28న భువనగిరి పట్టణానికి వస్తుందన్నారు. పట్టణంలో నిర్వహించనున్న బహిరంగసభకు ప్రజలు, అభిమానులు, యువకులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మోడీ, అమిత్‌షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతూ ప్రజలపై అనేక భారాలు మోపుతుందని తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయల లాభాలు దోచిపెడుతుందన్నారు. ఒకే మతం అంటూ హిందుయేతర మతాలపై దాడులు సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తూ న్యాయ వ్యవస్థను కూడా తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల నిరంకుశ వైఖరి కొనసాగిస్తూ ప్రజలను మతాలు, కులాలు, భాష పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వన్నె తెచ్చిన కామ్రేడ్ దుంపల మల్లారెడ్డి స్మారకార్థం భువనగిరి పట్టణంలో నిర్మించిన స్మారక భవనాన్ని ఈ నెల 28న ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి. జహంగీర్, జిల్లాకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, తడక మోహన్, చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, పల్లె శివ, శ్రీనివాస్‌రెడ్డి, అంతటి అశోక్, బద్దం అంజయ్య మాడగోని మారయ్య పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఈసం వినయ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రూ.1లక్ష ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ జక్కడి జంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దోనూరు జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య పాల్గొన్నారు.

28న బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింహ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



పట్టణంలో నిర్మించిన దుంపల మల్లారెడ్డి మెమోరియల్ భవనంలో ఈనెల 28న ప్రారంభిస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ పిలుపునిచ్చినారు. గురువారం మండల పరిధిలోని అనాజిపురం, హమ్మాపురం గ్రామాలలో జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనాజిపురం గ్రామంలో కొండమడుగు నర్సింహ, హనుమాపురం గ్రామంలో దయ్యాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద, కార్పోరేట్ విధానాలను అవలంబిస్తూ ప్రజల బతుకుల పైన భారాలు మోపుతూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ పరిపాలన కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర ఈనెల 28న భువనగిరి పట్టణానికి వస్తున్న సందర్భంగా ,నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు దుంపల మల్లారెడ్డి పేరు మీద నిర్మించిన స్మారక భవనాన్ని ప్రారంభిస్తూ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేష్, మోటె ఎల్లయ్య, మండల మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, అనాజిపురం గ్రామ శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశం, రెండు గ్రామాలకు సంబంధించిన నాయకులు ఎండి.జహంగీర్, రాగాల రాజేశ్వర్, కడారి కృష్ణ, బొల్లెపల్లి కిషన్, తెల్లూరి మాణిక్యం, బుల్లెపల్లి స్వామి సుధాకర్, మైలారం, శివ, నవీన్, జహంగీర్, శేఖర్, అశోక్, ఉప్పలయ్య, బిక్షపతి, నరసింహ, నవీన్, శేఖరు పాల్గొన్నారు.

సీఎంఆర్ ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన పలుసం మల్లేష్ కుటుంబానికి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల విలువ గల చెక్కును గురువారం ఎంపీటీసీ తుమ్మల వెంకట్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండు శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ వెల్మకన్నే బాలరాజు, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బెల్లి నర్సింహ, ప్రధాన కార్యదర్శి దండిరేకుల లింగయ్య, ఉప్పుల స్వామి, శ్రీరాములు, బొక్క కొండల్ రెడ్డి, వెల్మకన్నె అంజయ్య, బట్టు లచ్చయ్య, బట్టు బిక్షపతి, బట్టు నవీన్, ఆలెటి మళ్లయ్య, ముంత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు


- జెడ్పీచైర్మెన్ సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి



నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

ప్రయివేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాల మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం శాయశక్తులుగా కృషి చేస్తుందని జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో భీమనపల్లి, దంతూరు గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం మన ఊరి మనబడి పథకం కింద రూపొందిస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు రైతులకు రుణమాఫీ రైతుబంధు ఉచిత విద్యుత్తు. పేదలకు విద్య వైద్యం అందుతుందని తెలిపారు. తరగతి గదిలో బోర్డుపై ఎ ప్లస్ బి హోల్ క్యూబ్ ఫార్ములా ను రాసి, తరగతి గదిలో కూర్చొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కప్ రాయి పల్లి ఎమ్మెల్సీ సిడిపి నిధులు 13 లక్షల 50 వేల రూపాయలతో కమ్యూనిటీ భవన నిర్మాణం పనులు శివారెడ్డి గూడెం 13 లక్షల 50 వేల రూపాయలతో కమ్యూనిటీ భవన నిర్మాణం ధర్మ రెడ్డిపల్లి గ్రామం 13 లక్షల 50 వేల రూపాయలతో కమ్యూనిటీ భవనం శంకుస్థాపన చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వంలోని గ్రామాలు మరింత అభివృద్ధికి నోచుకున్నాయన్నారు. భీమనపల్లి కనుముకుల గ్రామాల శివారులో బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి రోడ్డు పక్కన గాయాలతో పడి ఉండడంతో స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చూసి హుటాహుటిన కానువాయిలో ఎక్కించి పోలీస్ సహకారంతో ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం అందించి కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి కౌన్సిలర్లు కర్నాటి రవి, గుండు మధు సామల మల్లారెడ్డి దేవరాయ్ కుమారు మేనేజర్పిఎసిఎస్ చైర్మన్లు ఎంపీటీసీలు సర్పంచులు ; తదితరులు పాల్గొన్నారు;

స్కూల్ స్వీపర్లకు జీవో నెం 64 ప్రకారం రూ. 5200 చెల్లించాలి



- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

జీవో నెం 64 ప్రకారం స్కూల్ స్వీపర్లకు రూ.5200 చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా పరిషత్ ఆఫీస్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో స్కూల్ స్వీపర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ స్వీపర్లకు రూ 4000 నుండి రూ 5200 వరకు పెంచుతూ జీవో నెం 64 ను జారీ చేసిందన్నారు.అయినా నేటికీ జిల్లాలో అమలు చేయకుండా జిల్లా అధికార యంత్రాంగం తాత్సార్యం చేస్తుందని అన్నారు. వెంటనే జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గాదె చంద్రయ్య, నాయకులు జంగయ్య, శ్రీశైలం, జంగయ్య, లక్ష్మి, నర్సింహ, రమేశ్, బాలమ్మ లక్ష్మమ్మ, అంజయ్య, ఉస్మాన్, బిక్షపతి, జంగయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

మదం డెయిరీ పాల పదార్థాల ఉత్పత్తుల దుకాణం ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మదర్ డెయిరీ పాల పదార్థాల ఉత్పత్తుల దుకాణ విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్ నవీన్ నగర్ రోడ్ నెంబర్1లో ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్ముల్ మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి తో కలిసి, ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నార్ముల్ డెయిరీ పాలు ,పాల పదార్థాల వినియోగం రాష్ట్రవ్యాప్తంగా పెరిగిందన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజల మనసును చూరగొన్నదన్నారు. చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి నార్మల్ అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఎండీ బి.క్రిష్ణ , మార్కెటింగ్ ఏజీఎం జీవిన్ రెడ్డి , మిల్క్ డిస్ట్రిబ్యూటర్ రాజు, పాల్గొన్నారు.

తిమ్మాపురంలో కంటి వెలుగు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, భువనగిరి మాజీ సింగిల్ విండో చైర్మెన్ఎడ్ల సత్తిరెడ్డి, సర్పంచ్ పిన్నెం లతా రాజు, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు డొంకెన ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ రావుల నందు, వైద్యాధికారి డాక్టర్ కాంచన, సురేష్, సాయి ప్రసన్న, సుగుణ, ఏఎన్ఎం మైమున్నా బేగం, సెక్రటరీ కవిత, ఆశా కార్యకర్తలు హైమావతి, ఇందిరా, వార్డు సభ్యులు వల్లందాస్ పరమేష్, జూపల్లి నరసింహ, నకిరేకంటి బాలయ్య, కుశంగల సత్యనారాయణ పాల్గొన్నారు.



కళ అనేది గ్రామీణ ప్రాంతాల్లోనే దాగి ఉంది

- దాశరథి అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య

నవతెలంగాణ-చౌటుప్పల్

కళ అనేది గ్రామీణ ప్రాంతాల్లోనే దాగి ఉందని దాశరథి అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. బుధవారం రాత్రి చౌటుప్పల్ పట్టణకేంద్రంలో గ్రామీణ కళల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అష్టమ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం భజన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులతో నృత్యాలు, మాందాత చరిత్ర యక్షగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విఠలాచార్య మాట్లాడుతూ అసలైన గౌరవం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కళాకారులకు దక్కాలన్నారు. పాశ్చాత్య సంస్కృతికి ఆకర్షితులవుతున్న నేటి సమయంలో గ్రామీణ కళలను రక్షించే ఉద్దేశంతో ఈ సంస్థ ఏర్పాటుచేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఆ సమితి ఆధ్వర్యంలో విఠలాచార్యను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కమిటీ అధ్యక్షులు, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఎరుకలి మల్లేశ్‌గౌడ్, చిక్క నర్సింహా, సుర్కంటి వెంకట్‌రెడ్డి, దొడ్డి రాములు, వీసం చంద్రారెడ్డి, పాశం రామరాజు, చింతకింది అంజయ్యగౌడ్, గ్యార కిష్టయ్య, బడుగు బాలరాజు, చిట్టిపోలు వెంకటేశం, యాట వెంకటేశం, ఎరుకలి స్వామిగౌడ్ పాల్గొన్నారు.

గృహహింస చట్టంపై అవగాహన

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి జిల్లా లోని పెన్షనర్ భవనంలో సార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సమన్వయ సమావేశంలో డా. ప్రమీల అధ్యక్షతన గృహ హింస చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు బి.జయశ్రీ , జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ అంజయ్య డా.ప్రమీల మాట్లాడుతూ ఏడేండ్ల నుండి డికేఎ ఆస్ట్రియా వారి సహకారంతో గృహహింస చట్టం కోసం అవగాహన కార్యక్రమాలు ,చట్టం పరిరక్షణలో భాగంగా గ్రామం లో కమిటీలను ఏర్పాటు చేసి వారికి కౌన్సిలింగ్ టెక్నిక్ లపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ సమావేశంలో స్వరూప, సరిత, రాజేష్, శ్రీనివాస రావు, మంజుల, రమాదేవి, సుమలత, వరలక్ష్మీ పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత మతతత్వ రాజకీయాలను ఎదిరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత మతతత్వ రాజకీయాలను ఎదిరించి పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ విముక్తి కోసం,అణచివేతకు గురి అవుతున్న అశేష ప్రజల విముక్తి కోసం పోరాడరని పేర్కొన్నారు. భగత్ సింగ్ చెప్పిన మాటలు నేటికీ సమకాలీతను కోల్పోలేదన్నారు. పరస్పర కలహాలకు హింసకు ప్రజలు దిగకుండా ఆపాలంటే వర్గ చైతన్యం కావాలని అన్నారు. పెట్టుబడిదారులే తమ నిజమైన శత్రువులని పేదలు కష్టజీవులు రైతులు గ్రహించవలసిన అవసరం ఉందని భగత్ సింగ్ చెప్పిన మాటలు నేడు నిజమవుతున్నాయని అన్నారు.మతం,వర్ణం, జాతీయత ప్రాతిపదికన చూపే వివక్షతను రూపుమాపాలన్నారు. స్వతంత్రం కోసం చిన్ననాడే బ్రిటిష్వాన్ని ఎదిరించి ప్రాణత్యాగానికి సిద్ధమైన భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడి దారి, సామ్రాజ్య వాద విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న మేకనబోయిన శేఖర్,జె. నరసింహారావు,చినపంగి నరసయ్య,వీరబోయిన రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు,ఆవాజ్ జిల్లా కార్యదర్శి జహంగీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వినోద్, సిపిఎం పట్టణ నాయకులు



సాయికుమార్,మామిడి సుందరయ్య,నల్లమేకల అంజయ్య, దామోదర్ రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:నేటి యువత భగత్ సింగ్ ఆశయాల కోసం పని చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లోని భగత్ సింగ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరావు, టౌన్ కార్యదర్శి ఎం.ముత్యాలు, సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, అడ్వకేట్స్ వీ.రంగారావు, ఉయ్యాల నరసయ్య, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పత్రికా రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలి

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల అవలంబిస్తున్న అణచివేత ఆపివేయాలని పత్రికారంగా అస్తిత్వాన్ని పరిరక్షించాలని టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు సూర్యాపేట జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ.లు డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ఇచ్చిన సేవ్ జర్నలిజం డే లో భాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు ఆందోళనలు ధర్నా కార్యక్రమాల్లో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో శ్రీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ ఉపాధ్యక్షుడు ఏబీఎన్ మల్లేష్ సుంకరబోయిన వెంకటయ్య, దేవరశెట్టి వేణుమాధవ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కార్యదర్శులు కొండ శ్రీనివాస్ రావు నవిల బద్రీనాథ్, వుయ్యాల నర్సయ్య, గోపనబోయిన రవికుమార్,నక్క నాగరాజు, హెచ్ఎంటీవీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష పేపర్ లేకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

నవతెలంగాణ - ఆత్మకూరుఎస్

నీళ్లు నిధులు నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్న ప్రభుత్వ తీరుపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర రావు వ్యక్తం చేశారు.గురువారం మండలపరిధిలో ని పాతర్లపహాడ్ గ్రామంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంప్ ను ప్రారంభించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువతనూ మోసం చేసిన ఏ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ కాలం మనుగడ కొనసాగించినట్లు చరిత్రలో లేదని తెలిపారు.పేపర్ లీకేజీలో ప్రభుత్వ అసమర్ధత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పందిరి రామిరెడ్డి, కర్నాటి కిషన్, మన్మధ రెడ్డి, వీరేందర్, అస్లాం, కర్ణాకర్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, హమీద్, సారయ్య, మాధవరెడ్డి, రామిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జల దినోత్సవం

చివ్వేంల :మండల పరిధిలోని మున్యా నాయక్ తండా గ్రామపంచాయతీలో వీవై సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధి హామీ కూలీలకు జల సంరక్షణ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ప్రతినిధి వంగాల రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సుకు స్థానిక మండల ఉపాధి హామీ పథకం విభాగం ఈసీ జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామస్తులకు నీటి ప్రాముఖ్యత గురించి వివరించడం వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల కోఆర్డినేటర్ రావుల వీరబాబు, క్లస్టర్ కోఆర్డినేటర్ బద్దం భార్గవ్, స్థానిక గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కౌసల్య, రైతులు ,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణ తలంబ్రాలు ఆర్టీసీ కార్గో ద్వారా రవాణా



నవతెలంగాణ-సూర్యాపేట

టీఎస్ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా శ్రీ సీతారాముల తలంబ్రాలను అందజేస్తున్న సందర్భంగా గురువారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసీ కార్గో సర్వీస్ పోస్టర్‌ను విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆవిష్కరించారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాద్రి రామాలయం వద్ద నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో స్వామివారికి సమర్పించే ముత్యాల తలంబ్రాలను రూ.116లకు జిల్లా ప్రజలకు టీఎస్ఆర్టీసీ ద్వారా లాజిస్టిక్స్ ద్వారా అందజేయబడతాయని, కావున జిల్లా ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

కొత్తగూడెం గ్రామవాసి సైదులుకు డాక్టరేట్



నవతెలంగాణ -తుంగతుర్తి

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామవాసి నిరుపేద కుటుంబానికి చెందిన మెంతబోయిన సైదులుకి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలుగు సాహిత్య విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసినందుకుగాను డాక్టరేట్ పొందారు. డాక్టర్ దాశరధుల నరసయ్య పర్యవేక్షణలో నల్గొండ జిల్లా నవలా సాహిత్యం- ఒక పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ యూనివర్సిటీ అధ్యాపక బృందం తెలుగుశాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు డాక్టర్ కమలాకరశర్మ, డాక్టర్ ఎస్ రఘు,డాక్టర్ ఏలే విజయలక్ష్మి, డాక్టర్ వారిజారాణిల ప్రోత్సాహం మరువలేనిదన్నారు., వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సింహాద్రి, స్రవంతి, తుంగతుర్తి మండలం వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ గ్రామ ప్రజలు, సైదులుకు అభినందనలు తెలిపారు.

'ఫాదర్ బాలశౌరి పై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ- సూర్యపేటరూరల్

కళాశాలను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్న ఫాదర్ బాలశౌరి పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పీజీఎఫ్ కళాశాల ముందు ధర్నా నిర్వహించి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరుగురు ఉపాధ్యాయులతో బోధిస్తూ 22మంది ఉపాధ్యాయుల జీతం తీసుకోవడం కొన్ని ఎండ్లుగా జరుగుతుందన్నారు. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేవన్నారు.



ఏఎన్ఎన్ఎస్ చారిటబుల్ ట్రస్టు పేరుతో కోట్ల రూపాయల విరాళాలు సేకరించి సొంతానికి మళ్ళించారని ఆరోపించారు. కళాశాలలో వికృత చేష్టలకు పాల్పడి కళాశాల భవిష్యత్ ను ప్రశ్నార్ధకంగా చేసిన ఫాదర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ నాయక్, జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్ధన్ యాదవ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన లింగయ్య, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బారి అశోక్, జిల్లా నాయకులు కోలా కర్ణాకర్, పోలోజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణ నివాసంలో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ కమిటీ రూపొందించిన నూతన శోభకృత్ నామ సంవత్సర గంటల పంచాంగాన్ని గోపగాని వెంకటనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు గర్నెపూడి శ్రీరామ్ శర్మ, ఉపాధ్యక్షులు దుర్గ రాజు రాజు శర్మ,నాగరాజు శర్మ కోశాధికారి చకిలం వెంకటరమణ శర్మ సహాయ కార్యదర్శి గర్నెపూడి సురేష్ గౌరవ సలహాదారులు కోసూరు ప్రసాదరావు, టేకులపల్లి శ్రీనివాసరావు, గర్నెపూడి కృష్ణారావు, చకిలం కవిత పాల్గొన్నారు.

ప్రమాదబీమా పత్రాలు అందజేత

నవతెలంగాణ- తిరుమలగిరి

మండలంలోని తొండ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సుంచు నరసింహ ఇటీవల ఫణిగిరి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో మంజూరైన రూ.5లక్షల ప్రమాద ఇన్సూరెన్స్ పత్రాలను గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు , మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి అందజేశారు. త్వరలో ఎమ్మెల్యే చెక్కును అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెమ్మరుగొమ్ముల శాతవాహన రావు, బి ఆర్ ఎస్ నాయకులు మహేశ్వరం సందీప్ నేత,గోపాల్ రెడ్డి రామాంజనేయులు, గొలుసుల మల్లయ్య,రామ రావు,చంద్రు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

హిందూ పాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

నవతెలంగాణ- ఆత్మకూరుఎస్

దేశంలో హిందూ పాసిజాన్ని ప్రజలపై బలవంతంగా మోపుతుందని, దానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని పీడీఎస్ యు డివిజన్ అధ్యక్షులు జలగం సుమంత్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల 92వ వర్ధంతి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో హిందూ పాసిజాన్ని మోడీ ప్రభుత్వం ప్రజలపై బలవంతంగా మోపి మత విద్వేషాలు రేపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు చిత్తలూరి గోపి, పగిడి విజయ్ గడ్డం, నవీన్, నవీన్, గునగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

31న బార్ అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 31న భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరగనున్నాయి. గురువారం జిల్లా అధ్యక్షులుగా పోటీ చేసేందుకు నామినేషన్ పడాల . శ్రీనివాస్ (న్యాయవాది) , ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది , శ్రీ నాయకం . రమేష్ కుమార్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు కుక్కదూగ సోమయ్య, కేశవరెడ్డి, గోల్కొండ లింగయ్య, జంగారెడ్డి, వేంకటేశ్ పాల్గొన్నారు .

జాతీయస్థాయిలో రాణించిన మదర్ థేరిసా హైస్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు తెలంగాణ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారు డీసీఎల్ జాతీయ స్కాలర్‌షిప్ అవార్డు ఫెస్ట్ 2023 అవార్డును సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 17న డిసిఎల్ ఐక్యు స్కాలర్‌షిప్ పరీక్షలో చెందిన 9వ తరగతి విద్యార్థి ఏ. సాయి లాలస జాతీయస్థాయిలో రెండవ బహుమతి అందుకున్నట్లు తెలిపారు. యూకేజీకి చెందిన జి.ఇస్తార్ ఒకటవ తరగతి చెందిన డి శాన్విత సాయి, మధిర ఆఫ్సీన్, మూడవ తరగతికి చెందిన ప్రీతీక, ఆరవ తరగతికి చెందిన మరియం ఫాతిమా, ఏడవ తరగతికి చెందిన రుహీణ జరీన్, ఎనిమిదవ తరగతికి చెందిన శ్రేయ సురేష్, పదవ తరగతికి చెందిన డి.హరి శంకర్ విద్యార్థులు క్యాష్ ,భాగవతం అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎల్ నేషనల్ డైరెక్టర్ రోహిత్ కన్నన్ చరణా, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎన్సై టాక్స్ బానోత్ యకీల్ చంద్, లీగలైజ్ కల్చరల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మదన్ మోహన్, తెలంగాణ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మెన్ బెంజ్‌మెన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటి స్థలాలివ్వాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకొని, ఇల్లు రాని అర్హులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో నాగేశ్వర చారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ , పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తూపుల అభిలాష్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం పట్టణ కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య బద్దం వెంకట్రెడ్డి షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్ .

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన మామిండ్ల స్రవంతి అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు గొంగిడి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నమాత్‌పల్లికి ఉత్తమ ప్రతిభ గ్రామపంచాయతీ అవార్డు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

జాతీయ అవార్డ్స్ 2021-22 మండల,జిల్లా,రాష్ట్ర స్థాయి అవార్డ్సకు సంబంధించి మండల అవార్డ్స్ ఎంపీపీ నారాల నిర్మల వెంకటేష్ యాదవ్ చేతుల మీదుగా సమృద్ధిగా తాగునీరు పంచాయతీ విభాగంలో మొదటి బహుమతి , సామాజిక సురక్షిత పంచాయతీ విభాగంలో మూడవ బహుమతి నమాత్ పల్లి గ్రామం తరుపున సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ అనురాధ దేవి , వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు , వివిధ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా ఆఫీసులో విధులు

- మున్సిపల్ కార్మికుల నిరసన కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ - భువనగిరి

మున్సిపల్ కార్మున్సిపల్ కార్యాలయంలో నిబంధనల విరుద్ధంగావిధుల కేటాయింపును ఉపసంహరించుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడారు. భువనగిరి పురపాలక సంఘంలో నూతనంగా 28 మంది కార్మికులను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో తీసుకున్న వాళ్లను నియమ నిబంధనలకు విరుద్ధంగా నియమాకలు చేపట్టారన్నారు. డబ్బులు దన్నుకొని ఒక్క పోస్ట్ కు 65 వేల నుండి రెండు లక్షల వరకు అధికార పార్టీ నాయకులు ఆల్ఫా ఏజెన్సీని అడ్డుగా పెట్టుకొని ఉద్యోగాలు ఇప్పించిన దానిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, పడిగెల ప్రదీప్ కుమార్, కౌ న్సిలర్ ఈరపాక నరసింహ పచ్చళ్ళ జగన్ సలావుద్దీన్, జనగాం నరసింహ చారి, పారిశుద్ధ్య కార్మికులు కుమార్ శ్రీధర్, నరేందర్, సుధాకర్, శైలేందర్ రాజు, నరేష్, బిక్షపతి బాబు, రాములు శంకరయ్య లింగం, సత్తి, మధు పాల్గొన్నారు.



దేశ భక్తి ముసుగులో దేశాన్ని దోచుకుంటున్న బీజేపీ


చౌటుప్పల్‌రూరల్


రామన్నపేట


చౌటుప్పల్


బొమ్మలరామారం

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

బీజేపీ మతోన్మాద విధానాలతో దేశ ప్రజల మధ్య చిచ్చు రాజేసి రాజకీయ లబ్ది పొందాలని ప్రయత్నం చేస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, డీవైఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు ఎంపీటీసీ చెన్నబోయున వెంకటేష్ అన్నారు. షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు , సుఖ్ దేవ్‌ల వర్ధంతి ని మండలంలోని మందోళ్ళ గూడెంలో నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు


ఆలేరుటౌన్

మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, గ్రామ శాఖ కార్యదర్శి ఇట్టబోయిన శేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, వార్డు సభ్యులు లింగస్వామి, డీవైఎఫ్ఐ నాయకులు నవీన్, శ్రీకాంత్, రాజు, నవీన్, సీపీఐ(ఎం) నాయకులు భీమయ్య, శంకరయ్య నరసింహ, వెంకటరెడ్డి, లింగారెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : భగత్ సింగ్ త్యాగ స్ఫూర్తితో యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండేంట్ వీరన్న, ఎస్ఐ లక్ష్మయ్య అన్నారు. భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో డీవైఎఫ్ఐ ఆద్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరంలో వారు మాట్లాడుతూ యూవత రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రమాదాలు, వివిధ రకాల ఆరోగ్య సమస్యలు, శత్ర చికిత్సలో సకాలంలో రక్తం అందక చాలామంది మరణిస్తున్నారని తెలిపారు. యువత సామాజిక భాద్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం స్వాగతీమన్నారు. 53 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. వైస్ యంపిపి నాగటి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఈపూరి విశ్వప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు యాపల కృష్ణారెడ్డి, తాటికొండ సూర్యనారాయణ, గుత్తా నరసింహ రెడ్డి, వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మెట్టు శ్రవణ్ కుమార్, గోవర్ధన్ చారి, నాయకులు కందుల హనుమంతు, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, గుండాల భిక్షం, శానగొండ వెంకటేశ్వర్లు, గంటెపాక శివ కుమార్, జలెందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఆవరణలో 92వ, భగత్ సింగ్, రాజ్ గురు, సుగ్దేవ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సీపీఐ కార్యాలయంలో, టీఎన్జీవో భవనంలో పీడీఎస్‌యూ,పీవైఎల్‌హాస్టల్, యువజన సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిర్వహించారు. సూర్యుడు చంద్రుడు ఉన్నంతవరకు వారి త్యాగాలను ఈ దేశం ఎప్పుడు స్మరించుకుంటుందని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయం డైరెక్టర్ ఆడపు బాలస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఏ ఇక్బాల్ , గుటిపాముల రాజు, భువనగిరి గణేష్,నాగరాజు, కాసుల నరేష్, చెన్న రాజేష్ , నమిలే అంజిబాబు, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ నాగరాజు, సాంస్కృతిక సారథి మందుల విజయకిష్ణ, టీఆర్ఎస్ నాయకులు శివ మల్లు, రవిముధీ రాజు,నాయకులు చిట్టిమల్లి సిద్ధులు, భగత్ యూత్ సభ్యులు వెంకటేష్, సిరిగిరి నవీన్, సైదాపురం నరేష్, మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి సీఐటీయూ రాష్ట్ర నాయకులు దాసరి పాండు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిన్న వయసులోనే బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం కావాలని, విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. కానీ నేటి బీజేపీ ప్రభుత్వం కుల, మత, ప్రాంత, వేష ,భాష ,ఆహారం లాంటివి వ్యత్యాసాలు తీసుకొస్తూ ప్రజల మధ్యన అనేక రకాల గొడవలు సృష్టిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ర్యకలశ్రీశైలం ,నాయకులు లక్ష్మయ్య యాదగిరి, లక్ష్మమ్మ, అండలు ,జయమ్మ లక్ష్మీ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గురువారం సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 28న భువనగిరి పట్టణంలో నిర్వహించనున్న జనచైతన్య యాత్ర బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు. మున్సిపల్ నుండి అత్యధిక జనసమీకరణ, బైక్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు ఆకుల ధర్మయ్య, దండ అరుణ్‌కుమార్, బత్తుల దాసు, దేప రాజు, భావండ్లపల్లి స్వామి, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, చీకూరి ఈదయ్య, బొమ్మకంటి కృష్ణ, మొగుదాల రాములు, నెల్లికంటి నర్సింహా, బొడ్డు రాజు, పంతంగి సోమరాజు పాల్గొన్నారు.

బీబీనగర్ : భగత్ సింగ్ 92 వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి కుడళి వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మందకిరణ్, నాయకులు రాజు, స్వప్న, కవిత, సుహసిని, స్వాతి, కళ్యాణిపాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : ఆలేరు మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 92వ వర్ధంతిని గురువారం వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గ్యార సంతోష్, కుమార్ యువజన విభాగం మండల కార్యదర్శి కొంపల్లి సందీప్, మైనార్టీ అధ్యక్షులు జెనీ మీ యా, దూడల నర్సింలు, తండా జాంగిర్ ,వెంకటేష్, ది రాజు, శ్రీరాములు ,నవీన్ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతకు తిలోదకాలు

- సీసీ రోడ్ల నిర్మాణంలో గుత్తే దారులదే ఇస్తారాజ్యం
- పట్టించుకోని శాఖ అధికారులు

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం నిబంధనల ప్రకారం కంకర ఇసుక సిమెంటు కల్పాల్సినంత కలపకుండా డస్ట్ కంకర చిప్స్ పోయడంతో సీసీ రోడ్లువేసిన తెల్లారే నేర్రలు పడుతున్నాయి.రోడ్లు నిర్మించే ప్రాంతంలో శాఖ అధికారులు దగ్గరుండి నిర్మాణం పనులు చూసుకోవాల్సి ఉండగా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.ఫలితంగా గుత్తేదారులు ఇష్టం వచ్చినట్టు రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి .సిసి రోడ్లను సమాంతరంగా నిర్మించకపోను ఎత్తు పల్లాలుగా నిర్మించడమే కాకుండా వైబ్రేషన్ మిషన్ ద్వారా సమాంతరం చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.గత ఐదేళ్లగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడి ఆక్కడ నిలిచిపోయింది.ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా సిసి రోడ్ల నిర్మాణాలు ఇబ్బడి ముబ్బడిగా చేపడుతుంది.ప్రజలు ఇదే మహాభాగ్యం అని భావిస్తున్నారు.ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకున్న అధికారులు కాంట్రాక్టర్లు నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని నాణ్యత లోపించిన రోడ్ల స్థానంలో నూతన రోడ్ల నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



చలో విద్యుత్ సౌదాను జయప్రదం చేయండి

నవతెలంగాణ- రాజాపేట

తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల24న తలపెట్టిన చలో విద్యుత్ సౌదా ను జయప్రదం చేయాలని టీ జాక్ జిల్లా చైర్మెన్ అమర్నాథ్ కోరారు. గురువారంమండలంలోని విద్యుత్ కార్మికులను కలిసి విద్యుత్ సౌదా గురించి వివరించారు. 2022 వేతన సవరణ ఒప్పందాన్ని అమలు చేయాలని, బీఎఫ్, జిఈఎఫ్‌ను అమలు చేయాలనిడిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కో కన్వీనర్లు, కొసంగి శ్రీనివాస్, బొబ్బిలి మురళి, టీ జాక్ నాయకులుసిద్ధి లింగం,బోట్ల రాజేశ్వర్,.ఇంజ, మహేష్, డి.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడ్ ర్యాలీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో గురువారం చిరుధాన్యాలపై అవగాహన కలిగించే ర్యాలీ అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ప్లేకార్డుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ పత్తిపాటి రమ్యానాగరాజు పాల్గొన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గురవయ్య, కార్యదర్శి శేఖర్, పాఠశాల హెచ్‌ఎం చిక్కుల గోవిందు, ఏఎన్‌ఎం అలివేలు మంగ, అంగన్వాడీ టీచర్స్, మంజుల, పార్వతి, సంధ్య, కమలమ్మ, సునీత పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పశునూర్ గ్రామానికి చెందిన ఉప్పల పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన చిత్రపటానికి డాక్టర్ వడ్డేపల్లి రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు చిత్తలూరి వెంకటయ్య, మండల నాయకులు పంది శ్రీనివాస్, కమటం శ్రీనివాస్, మామిడి సోమయ్య, కుంభం వెంకన్న, లింగయ్య, ఉప్పల రవి, తదితరులు పాల్గొన్నారు.

అనసూయమ్మకు నివాళి

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీలోని 15 వార్డు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రచ్చ శేష గిరి భార్య రచ్చ అనసూయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్ రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు 15 వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత రాము గౌడ్,మహేశ్వరం సందీప్ జైరామ్ నేత, బిఆర్ఎస్ కే వి నియోజకవర్గం కన్వీనర్ సత్యనారాయణ గౌడ్, బొంకురి శ్రీను, గణేష్,పరుశరాములు,సాంబయ్య పాల్గొన్నారు.

యూనివర్స్ డే

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో మంగళవారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో యూనివర్స్‌డేను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్యగౌడ్ పాల్గొని విద్యార్థులకు అన్ని రకాల ఆట వస్తువులు, కిట్స్ అందజేశారు. అనంతరం యూనివర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను గుర్తించి ఆ ప్రిన్సిపల్ నగేష్ లయన్స్ క్లబ్ సిబ్బందిని సన్మానించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్ కుమార్, సిబ్బంది కృష్ణమాచారి, మరియు పాఠశాల ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

నవ తెలంగాణ - అడ్డగూడూరు

అడ్డగూడూరు టౌన్ రజక సంఘం ఆధ్వర్యంలో మోడల్ ధోబిఘాట్ ,రజక కమ్యూనిటిహాల్ ,చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కు మండలకేంద్రంలో స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం తహశీల్దార్ ధశరథనాయక్, స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అడ్డగూడూరు రజకసంఘం అధ్యక్షుడు సకినాల రవి ,ప్రధాన కార్యదర్శి పరిగల సత్యనారాయణ, కార్యదర్శి సకినాల కనకయ్య, సహాయ కార్యదర్శి పరిగల కనకయ్య, ప్రచార కార్యదర్శి సకినాల బాలరాజు, పరిగల మధు ,పరిగల సుమన్,మెత్కు వెంకటయ్య, మెత్కు చింటు తధితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రెయినేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ- రాజపేట

మండలంలోని రేణిగుంట గ్రామంలో ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ కుమార్ తన నిధులతోఎస్సీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు గురువారం ప్రారంభించారు .ఎంపీటీసీ స నిధులు క్రింద 15 ఫైనాన్స్ నిధులతో రంగళ్ళ కృష్ణ ఇంటి నుండి బొడ్డు భాస్కర్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ ఉపసర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి వార్డ్ మెంబర్లు రాణి, మాధవి, బూరుగు నర్సిరెడ్డి, పోసుకొండ రాములు, బొద్దుల స్వామి, రంగా శ్రీకాంత్, బొద్దుల ఆదినారాయణ, బొందుగుల బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

పాల క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో తెలంగాణ ఉద్యమ కారుడు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ కుమారుడు జెట్టి గుణ సహన్ (గగన్) యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పాల కేంద్రంలో పాలు పోసే రైతులకు పాల క్యాన్లను పాలకేంద్రం చైర్మన్ జెట్టి వరమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రైతులు, అవుల నరేందర్, సెక్రెటరీ నోముల శంకర్, సుర్వీ రమేష్ గౌడ్, నోముల నర్సింహా, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు నేషనల్ పంచాయతీ అవార్డు ప్రదానోత్సవం

ఆలేరురూరల్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేడు నేషనల్ పంచాయతీ అవార్డ్స్ ప్రధానోత్సవ సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమానికి ఎంపీపీ ,జెడ్పీటీసీ హాజరవుతున్నారని పేర్కొన్నారు ,ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల సన్నగిల్లుతున్న ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, బడ సంపన్న వర్గాల అనుకూల విధానాల కారణంగా దేశంలో రోజురోజు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయని జన సాహితీ రాష్ట్ర అధ్యక్షులు దివి.కుమార్ అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం టీఎన్జీవో భవనం ఆవరణలో పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువజన విద్యార్థుల సదస్సు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు బొలుగురి కిరణ్, పీవైఎల్ రాష్ట్ర కన్వీనర్ ఈర్ల అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ వలసాధిపత్యానికి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, శ్రమ శక్తి దోపిడీ పీడలనకు వ్యతిరేకంగా సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల స్ఫూర్తితో నేటి యువత పోరాడాలన్నారు. దేశంలోని సమస్త సంపదలను కార్పోరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం దారా దత్తం చేస్తుందని ఆరోపించారు. ఎన్‌వైఎస్ ఉపన్యాసకులు ఎస్కే భాషా మాట్లాడుతూ కాంట్రాక్ట్ ,అవుట్‌సోర్సింగ్ పద్ధతుల్లో వివిధ శాఖల్లో పోస్టులను భారతి చేస్తూ ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయన్నారు. 24 జిల్లాల ప్రతినిధులు సదసుకు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి కెమెడీ ఉప్పలయ్య, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నమిలే అంజిబాబు , పీడీఎస్‌యూ, పీవైఎల్ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

బీర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బత్తుల మహేష్, పర్ని శ్రీనివాస్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ న్యాయం జరగాలంటే కెసిఆర్ నాయకత్వమే శరణ్యాం అని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని పాతర వేసిందని విమర్శించారు. పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, నాయకులు పర్నే శ్రీధర్ రెడ్డి, సుర్వి విజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు భీమగోని మల్లేష్, శ్రీనివాస్, వెంకటేష్, గంజి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తడి ,పొడి చెత్త వ్యర్థాలపై అవగాహన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్ టు కింద తడి, పొడి చెత్త ఘన ద్రవ్య వ్యర్థ పదార్థాలను నిర్వహణ , ప్లాస్టిక్ నిర్మూలనపై సర్పంచులకు, ఎంపీటీసీలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు వివోఏ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో కృష్ణా రెడ్డి , ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూర్ బీరు మల్లయ్య , అడిషనల్ డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి , ఎంపీఓ అనురాధ, మాస్టర్ ట్రేట్కనర్ ఎంపీఓ పోచంపల్లి , ఈసీ రాజశేఖర్, జీపీ అవార్డ్స్ మండల పరిషత్ కార్యాలయం నుంచి అందజేశారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

నవతెలంగాణ - తిరుమలగిరి

మున్సిపాలిటీలోని 10వ వార్డు ఈదుల పర్రే తండాలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆ వార్డు కౌన్సిలర్ మొగుళ్ళ జితేందర్ ప్రారంభంచారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ మల్లెల వందన , సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, ఎమ్మెల్ హెచ్ పి ప్రవలిక,సంధ్యారాణి, నర్సిహ్మారెడ్డి,పూర్ణ శేఖర్,వార్డ్ ఆఫీసర్ సోమయ్య, విజయ్, దనమ్మ యాకూబ్ నాయక్,హరి సింగ్,శంకర్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కరపత్రం విడుదల

నవతెలంగాణ -అర్వపల్లి

ఏప్రిల్ 5న సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం సీఐటీయూ సహకార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి ఆధ్వర్యంలో కరపత్ర విడుదల చేసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వజ్జ సైదులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి జహంగీర్ , సైదులు, శ్రీకాంత్, శివ, శ్రీను, వెంకన్న, రాములు, సైదులు ,వీరయ్య పాల్గొన్నారు.

'ప్రవీణ్ కుమార్‌కు ఏమి జరిగినా కేసీఆర్ బాధ్యుడు'

నవతెలంగాణ- నేరేడుచర్ల

బీఆర్ఎస్ ప్రభుత్వంతో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రాణహాని ఉందని, ఏమైనా జరిగితే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ యే బాధ్యత వహించాలని బీఎస్పీ పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ అంశం పైన ఎవరు మాట్లాడినా వారిని అణచివేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని పేర్కొన్నారు. ప్రవీణ్ కుమార్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సెక్యూరిటీ పెంచాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల ధర్నాకు కాంగ్రెస్ వామపక్షాల సంఘీభావం

నవతెలంగాణ-హుజూర్ నగర్



ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు సేవ్ జర్నలిజం అనే నినాదంతో జర్నలిస్టులు నిర్వహించిన ధర్నాకు కాంగ్రెస్ వామపక్ష పార్టీలు సంఘీభావం ప్రకటించి మద్దతునిచ్చాయి. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజేఐజేయూ జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం జర్నలిస్టులు దేశంలో స్వేచ్ఛగా వార్తలు రాసే పరిస్థితులు లేదన్నారు. అనంతరం సీపీఐ, సీపీఐ(ఎం), కాంగ్రెస్, తెలంగాణ జన సమితి, ఐఎన్‌టీయూసీ నాయకులు మాట్లాడారు. అనంతరం ఆర్డీఓ వెంక రెడ్డికి మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాసాచారి, దేవనకొండ శేషం రాజు, దేవరం వెంకటరెడ్డి, కొమర రాజు, అంజయ్య , చిట్టిపోతుల రమేష్, ఇట్టిమల్ల రామకృష్ణ, ఇందిరాల రామకృష్ణ, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పల్లె వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పేస్కేలు అమలు చేయాలని వినతి

నవతెలంగాణ -రాజాపేట

ఉపాధి హామీలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సెల్ఫ్ ఉద్యోగ మాదిరిగా కొత్త పే స్కేల్‌ను అమలు చేయాలని కోరుతూ గురువారం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి యాదగిరిగుట్ట నివాసంలో ఉపాధి హామీ ఉద్యోగులందరూ కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులందరూ డీఆర్‌డీఏ కింద పనిచేస్తున్నారని,గత 18 సంవత్సరాల నుండి వెట్టిచాకిరి చేస్తూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని సేవలను గుర్తించి కొత్త పే స్కేలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీను,యాదగిరి, యాకూబ్ యాదగిరిగుట్ట మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్స్ ట్రైలర్‌కు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

నవతెలంగాణ -అడ్డగూడూర్

రోడ్డు టాక్సీ లేని వెహికల్స్ ట్రైలర్స్ ,ట్రాక్టర్స్ ట్రైలర్స్ వాహనాలను వ్యవసాయ సాగుకు తప్ప ఇతర ఇసుక ,కంకర ,మట్టి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రైలర్ తో పనులు చేసిన సీజ్ చేయబడతాయిని అలాంటి ట్రైలర్ కు రిజిస్ట్రేషన్ ,ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆర్టిఏ అధికారి మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ: హెవీ వెహికల్స్ లారీలు పెద్దవి 2 టాక్స్ కట్టలేదని, చిన్న గూడ్స్ బండ్లు 25 టాక్సీ కట్టని బండ్లు ఉన్నాయని అన్నారు. బాల బాలికలు బండ్లు నడిపిన ,బండ్లు ఇచ్చిన యజమాని పై కేసు నమోదు చేసి బండ్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్డు టాక్సీ కట్టని చిన్న గూడ్స్ బండ్లు మూడింటిని సీజ్ చేసినట్టు తెలిపారు.

విజయవంతంగా కంటి వెలుగు

నవతెలంగాణ- ఆలేరు రూరల్ .

ఆలేరు మండలం శర్బనాపురంగ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా జరిగిందని పల్లె దావకాన డాక్టర్ సుప్రియ తెలిపారు. గురువారం కంటి వెలుగు శిబిరంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా 18 సంవత్సరాలు పైబడిన వారు 95 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. దగ్గర చూపు ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు .ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం జయమ్మ ,పంచాయతీ కార్యదర్శి కనకరాజు, ఆశా వర్కర్లు విజయ ,సుజాత ,లక్ష్మి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడండి

నవతెలంగాణ- నాంపల్లి

మండల కేంద్రంలో గురువారం సీఐటీయూ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్గురుల 92వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, డివైఎఫ్ఐ నాయకులు కప్పెర లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు రవితేజ, కళ్యాణ్, లక్ష్మణ్, రేవంత్, సుహాసిని, మణిక, జోష్న తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, నూనుగు మీసాల యవ్వనంలో భారతదేశం కోసం ఉరికంభం పై ఉయ్యాల ఊగిన షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ అన్ని రకాల మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడి భారతదేశ దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగించడమే కాకుండా మతోన్మాదం ఏ రూపంలో ఉన్న దాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఈరోజు భారతదేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని మళ్ళీ తెరమీద కు తీసుకొని వస్తుందని, ఈ కుట్రలను పసిగట్టి మతోన్మాదానికి వ్యతిరేకంగా, మనువాదానికి వ్యతిరేకంగా నేటి యువత మొత్తం భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ఎండీ. అంజాద్, బాబునాయక్, నాగేంద్రప్రసాద్, ఫారుక్, పల్లా బిక్షం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ ఆధ్వర్యంలో...

భగత్ సింగ్ ఆశయాలను సాధించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల 92వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు దీరావత లింగనాయక్, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.సయ్యద్, మండల సమితి సభ్యులు వలపట్ల వెంకన్న, రమేష్, గీతగోవిందం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో...

ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చాలని పార్టీ రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు కిరణ్, జిల్లా కార్యదర్శి సైదమ్మ, గోపీ, విశాలాంధ్ర, కాశి, మోహన్ నాయక్, ఆశీర్వాదం, జ్యోతి, గడ్డి వీరయ్య, ధిరవత్ శ్రీను నాయక్, లాలూ నాయక్, మౌనిక, ఆమని, కవిత, లింగమ్మ, పుష్ప, సందీప్, ఇమ్మనుయేల్, గురవయ్య, వెంకటమ్మ, జనార్దన్, రాములమ్మ, బస్వమ్మ, నాగరాజు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

షాహీద్ దివస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని,స్వాతంత్ర్య యోధులు "సుఖ్ దేవ్,భగత్ సింగ్,రాజ్ గురు"ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాజుల లింగంగౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, మహేష్‌గౌడ్, వంశీ సంజీవ్, కోటేష్, కిరణ్ నవీన్, వరప్రసాద్, మధు, వంశీ, అరవింద్, కృష్ణ, సూర్య, శ్రీను, విజయ్, రవి, శ్రీనాథ్, పవన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : షహీద్ భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ దేవ్‌లు నేటి యువతకు ఆదర్శమని ఎంజీ యూనివర్సిటీ ఆచార్య శ్రవణ్ పేర్కొన్నారు. గురువారం భగత్ సింగ్, రాజ్ , సుఖదేవ్ ల 92వ వర్ధంతిని మహాత్మ గాంధీ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాయకులు దేగ మల్లేశం, లింగరాజు, ప్రసాద్, శ్రీకాంత్ , వినీత్, రిషిక, హరిలాల్, రాజకుమార్, హరిదాస్, భరత్, సంధ్యా, ధనమ్మ, నిఖిత, భార్గవి, అనసూయ, అనిత ప్రశాంతి, సోనీ, దివ్య, యువరాజ్, వెంకటేష్, తిరుపతి, రాము, నరేష్, అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : భగత్ సింగ్ ఆశయ సాధనకై యువత నడుం బిగించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో భగత్ సింగ్, సుఖదేవ్, రాజుగురు,92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాంపల్లి మండల సహాయ కార్యదర్శి, ఊరిపక్క వెంకటయ్య, ఏఐఎస్ఎఫ్ మర్రిగూడ మండల కార్యదర్శి ఇస్కిళ్ళ మహేందర్, గిరి స్వామి, ప్రశాంత్, మైలారపు గిరీష్, రామలింగ చారీ, కృప చారీ, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : మహనీయుల ఆశయ స్ఫూర్తితో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పల్లా పర్వతరెడ్డి భవనంలో భగత్ సింగ్, రాజు గురు, సుగ్ద దేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండల్ ,రమేష్ ,ఆనందాచారి, జానకి రాములు, మురళి చారి ,మధు, గోపి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండరూరల్ : భగత్ సింగ్ 92 వర్ధంతి సభను గురువారం నవ యువతరం యూత్ ఆధ్వర్యంలో నర్సింగ్ పట్ల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నవ యువతరం యూత్ అధ్యక్షుడు తిరుమల సైదులు, ఆ గ్రామ సర్పంచ్ యాదయ్య భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈమ కార్యక్రమంలో యూత్, ఉపాధ్యక్షుడు ఈర్ల సాయి, నర్సింగ్ భట్ల కమిటీ సభ్యులు అనిల్, శివ, నవీన్, శ్రవణ్, తిరుమల శివ, కోమట్ల శివ,పవన్, గిరి, సతీష్, వినయ్, సాయి. తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రంలో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ పెద్దలు సర్పంచ్ శ్రవణ్ కుమార్‌రెడ్డి, శాగం అంజిరెడ్డి, శాగం కోటిరెడ్డి, శాగం సైదిరెడ్డి, షేక్ సుభాన్, పిట్టల కృష్ణ, నల్లబోతు సైదయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూగల మల్లయ్య, నాగెండ్ల శివారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు శాగం శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెపూసల కనకల్ రెడ్డి, కత్తి జానారెడ్డి, కంసాని భాస్కర్‌రెడ్డి, శాగం రాంరెడ్డి, వల్లభనేని సురేష్, ఆకెనబోయిన రవిశంకర్, షేక్ చిన్న గాలి సాహెబ్, పసుపులేటి వెంకట్రావు, కుప్పల అంజిరెడ్డి, నాగెండ్ల పెద్ద, చిన్న భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్‌పై అవగాహన

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం తమ్మడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద మాట్లాడారు. అనంతరం చిన్న పిల్లల తల్లులతో రాగి పిండితో జావ, లడ్డులు తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

పలువురు కుటుంబాలను పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన దూరేపల్లి రామచంద్రయ్య, ఎండీ.అజీమ్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండలంలోని మంగళపల్లి గ్రామంలో విద్యుద్ఘాతంతో మృతి చెందిన రైతు సత్తయ్య మృతదహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పేదలకు కంటి వెలుగు వరం

నవతెలంగాణ-చందూర్

కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని జిల్లా రైతు బంధు సమితి సభ్యులు, స్థానిక ఒకటో వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న అన్నారు. గురువారం కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించి కంటి పరీక్షలు చేయించుకొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ చిలుకూరి రాధిక శ్రీనివాసులు, కల్లెట్ల మారయ్య, డాక్టర్ ఎస్.సాయి ప్రకాష్, ఆప్తమాలి అనిత, డీఈఓ సుమంత్ చారి, ఏఎన్ఎంలు మంగమ్మ, సౌజన్య ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండరూరల్



కనగల్ మండలం కుమ్మరిగూడెంకి చెందిన నీలకంఠం కృష్ణయ్య అనారోగ్యంతో మరణించారు. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా జీ.ఎడవెల్లి గ్రామంలో మరణించిన మరో కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నూనె సైదులు, వంపు జానయ్య, నీలకంఠం రమేష్, సైదులు, బిక్షం, గోవర్ధన్, అశోక్, పున్నయ్య, శంకరయ్య, సాగరయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రికవరీకి చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిర్దారిత ఆస్తుల బకాయిలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో స్త్రీనిధి ద్వారా తీసుకున్నా రుణాల బకాయిలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత డీఆర్డీఏ సిబ్బందికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని కాళిందిని గురువారం ఒక ప్రకటనలో ఆదేశించారు. అడవిదేవులపల్లి మండలంలో 70.18 శాతం రికవరీ కావలసి ఉందని, అదేవిధంగా కట్టంగూరు మండలంలో 38.18, మాడుగుల పెళ్లిలో 34.18, దామరచర్ల లో 32.82, పీఏ పల్లిలో 32.32, ఇంకా 10 మండలాలలో 30 శాతం వరకు రికవర్సు కావలసి ఉందని తెలిపారు. బకాయిలను ఈనెల 28వ తేదీలోపు చెల్లించే విధంగా చూడాలని, దీనికి ప్రతి గ్రామంలో వివోఏలు బాధ్యతగా ఎస్‌హెచ్‌జి, వివో లు గ్రూపుగా సమావేశాలు ఏర్పాటు చేసి, అదేవిధంగా ఉపాధి హామీలో పనులు చేసే కూలీల వద్దకు వెళ్లి విషయాన్ని తెలియపరిచి రికవరీ జరిగే విధంగా చూడాలని సూచించారు.

ఆరోగ్య రహదారిపై వ్యాసరచన

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని ముదిగొండ గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా యుక్త వయసులో ఉన్న బాలికలు తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు, చిరుధాన్యాలలో ఉండే పోషకాలు, ఐరన్, విటమిన్స్ గురించి వివరించారు. అనంతరం సిరి దారి –ఆరోగ్య రహదారిపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్వైజర్లు డీ. చిట్టెమ్మ, ఎన్. రాధ, ఎం. విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు వేద్రాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



పోషణ అభియాన్‌పై ప్రతిజ్ఞ

నవతెలంగాణ-పెద్దవూర

అనుముల అంగ న్‌వాడీ ప్రాజెక్టు పరిధిలోని పెద్దవూర మండలం చలకుర్తి సెక్టార్‌లోని హిల్ కాలనీ 4వ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జాతీయ పోషణ పక్షం సందర్భంగా సూపర్ వైజర్ గౌసియాబేగం అంగన్‌వాడీ లబ్దిదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శరదాదేవి, లబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



'బీసీలను అణచివేస్తున్న ప్రభుత్వాలు'

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశవ్యాప్తంగా అత్యధికంగా ఉన్న బీసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా అణచివేస్తున్నాయని యువజన సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆరోపించారు. గురువారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ జనాభాలోనే అత్యధికంగా ఉన్న బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. తప్ప బీసీల అభ్యున్నతకు ఏమాత్రం కూడా కృషి చేయట్లేదన్నారు. బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సంక్షేమం వైపు అడుగులు వేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్లపూడి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు పోలిశెట్టి అజయ్, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాంబాబు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి గంగాధర్, దామచర్ల మండల అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ కలిగిన వారే బీఆర్ఎస్ కార్యకర్తలు

- జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీఆర్ఎస్ అధ్యక్షులు మొదలుకొని గ్రామస్థాయి కార్యకర్త వరకు పార్టీ నిబంధన ప్రకారం పనిచేసే వారే క్రమశిక్షణ కలిగిన బీఆర్ఎస్ కార్యకర్తలని జడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25, 31వ తేదీల్లో నార్కట్‌పల్లి మండలంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చెయ్యాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 25వ తేదీన జువ్విగూడెం సుగుణ ఫంక్షన్ హాల్ లో పదిహేను గ్రామాలు, 31వ తేదీన నార్కట్ పల్లి శబరి గార్డెన్స్‌లో పద్నాలుగు గ్రామాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.





పేదల కోసం నిరంతరం పోరాటాలు

నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాల్లో చివరి శ్వాస వరకు ఎర్రజెండా చేత పట్టి పోరాడిన వ్యక్తి పల్లా శేఖర్‌రెడ్డి అని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పడమటిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ గ్రామశాఖ మాజీ కార్యదర్శి పల్లా శేఖర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, పల్లా దేవేందర్ రెడ్డి, బీ. వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనుద్దీన్, కేశవరెడ్డి, కనకాచారి, సర్పంచ్ కిన్నెర యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



పెరటి తోటల పెంపకంపై అవగాహన

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండలం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రలలో పోషణ పక్షంలో భాగంగా గురువారం చిరుధాన్యాలు, పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువులు ఉపయోగించి ఇంటి ఆవరణలో కూరగాయలు, ఆకు కూరలు, పండ్ల మొక్కలు పెంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మొలకచర్ల సర్పంచ్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మర్రిగూడ

జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా నేడు మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని సత్య ఫంక్షన్‌లో నిర్వహించే పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరవుతారని, ఆయనచే ఎంపిక కాబడిన గ్రామపంచాయతీలకు అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. మండల ప్రజా ప్రతినిధులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



నాగారి ప్రీతం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగారి ప్రీతం జన్మదిన వేడుకలు గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అబ్రహం, మహేశ్వరం సతీష్, మాదగోని శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఏనుగులదోరీ గ్రామానికి చెందిన సముద్రాల లింగయ్య మరణించారు. గురువారం ఆయన మృతదేహానికి వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండల పరిధిలోని గోపాలాయపల్లి గ్రామానికి చెందిన గాలి ప్రేమలత రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట మాధవ ఎడవల్లి చిన్నతమ్ములగూడెం సర్పంచులు నరేందర్ రెడ్డి దాసరి రాజు బింగి కొండయ్య మట్టిపల్లి శ్రీనివాస్ కొరివి శివరాం, గడ్డం పశుపతి గాయం శ్యాంసుందర్ రెడ్డి ఉన్నారు.

నేడు క్షయవ్యాధి ర్యాలీ

నవతెలంగాణ-నల్లగొండ

క్షయ వ్యాధిని కనుగొన్న శాస్త్రవేత్త రాబర్ట్ కాచ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిమల్ల కొండలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు స్థానిక గడియారం చౌరస్తా నుండి డీఎంహెచ్ఓ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని, అనంతరం డీఎంహెచ్ఓ కార్యాలయం సమావేశ మందిరంలో క్షయ నివారణపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నందున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు సంబంధించిన వైద్యులు, సిబ్బంది సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.



ఏప్రిల్ 3 ధర్నా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏప్రిల్ 3, 4 న జంతర్ మంతర్ వద్ద ధర్నా, పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ కోరారు. గురువారం. మండల కేంద్రంలోని శబరి గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా ,ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, కులగణన చేపట్టాలని, జనాభా ద మాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ బీసీ ఈబీసీలకు రిజర్వేషన్లు పెంచాలని, దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షలు ఉద్యోగాలను , రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి అని చెప్పారు మండల్ కమిషన్ సిఫారసు చేసిన అన్నిటిని అమలు చేయాలని, కోరారు ఈ సమావేశంలో కొండపర్తి రమేష్ చారి, నరేష్ యాదవ్, విజయ్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఫణిందర్, భాస్కర్, సంతోష్ గౌడ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజలకు అండగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 63 మందికి రూ. 20.60 లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు మంజూరు చేసే సీఎం సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, జెడ్పీటీసీ మారుపాకుల అరుణా సురేష్ గౌడ్, ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, సిరందాస్ కృష్ణయ్య, రామావత్ దస్రు నాయక్, వల్లపురెడ్డి, నరసింహ, బొడ్డుపల్లి కృష్ణ, శేఖర్‌రెడ్డి, రాములు, రవీందర్, మున్నయ్య, రమావత్ తులసిరామ్, అంజి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

వరుసగా వస్తున్న రంజాన్, శ్రీరామనవమి, హనుమంతు జయంతి, పండగలను శాంతియుతంగా జరుపుకోవడానికి సహకరించాలని ఆర్డీఓ గోపి రామ్, డీఎస్పీ నాగేశ్వరరావు కోరారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని విధాలా చర్యలు తీసుకొనుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఆయా వార్డులలో నీ నిర్వాహకులు సూచనలు, సలహాలు తీసుకొని శాంతియుతంగా పండగలను జరుపుకోవాలన్నారు. ఆయా వర్గాలకు చెందిన పండగలను శాంతియుతంగా జరుపుకునేందుకు ఎలాంటి సమస్యలు రాకుండా స్థానిక మున్సిపాలిటీ వసతులు కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, సిఐ శ్రీనివాసులు, తాసిల్దార్ రాజు, వివిధ మతాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.